



## నేత్రపర్వంగా సాగుతున్న అధ్యయనోత్సవాలు

-వెన్నకృష్ణుడు, కాళీయమర్ధనుడి అలంకారాల్లో దర్శనమిచ్చిన యాదగిరీశుడు


-స్వామి వారి సేవలో పాల్గొని తరించిన భక్తజనం

16వ పేజీలో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 14, జనవరి 2025 16 పేజీలు




# సంక్రాంతి శోభ

నేడు ఉత్తరాయణం ప్రారంభం

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భోగి, గోదాదేవి కళ్యాణ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రజలు వేకువజామున భోగిమంటలు వేసుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో పలువురు ప్రజాప్రతినిధులు భోగిమంటలు వేసుకొని

- భక్తిశ్రద్ధలతో గోదాదేవి కల్యాణం
- ముగిసిన ధనుర్మాస వేడుకలు
- వేకువ జామున భోగి మంటలు
- రంగురంగుల ముగ్గులతో అలరించిన వీధులు
- ఉత్తరాయణం ప్రవేశాన్ని చూశాకే తనువు చాలించిన భీష్ముడు
- నేడు సంక్రాంతి పర్వదినం

సంక్రాంతి పర్వదిన వేడుకల్లో భాగంగా సోమవారం భోగి పండుగను అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడు రోజుల్లో భాగంగా మొదటి రోజు భోగి, రెండవ రోజు సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగ జరుపుకుంటారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అత్యంత ఘనంగా సంక్రాంతి పర్వదిన వేడుకలు జరుగుతాయి. భోగి పండుగలో భాగంగా ప్రజలు వేకువజామున లేచి తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి కళ్యాణం ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణాన్ని తిలకించారు. ధనుర్మాసంలో భాగంగా నెల రోజులుగా ఆలయాల్లో గోదాదేవికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ కళ్యాణంతో కార్యక్రమాలకు ముగింపు పలికారు.

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

## రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు మంత్రి కోమటిరెడ్డి

8లో...









## ఖాళీలను భర్తీ చేసేది ఎప్పుడో..?

- ఇంచార్జ్ డీలర్‌లతో కొనసాగుతున్న రేషన్‌షాపులు
- వినియోగదారులకు తప్పని రేషన్ తిప్పలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త :

ఏండ్లు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక రేషన్‌డీలర్‌లు ఖాళీ అయ్యి భర్తీకు నోచుకోవడం లేదు. యేండ్ల తరబడి నుంచి రేషన్ డీలర్‌లు ఇంచార్జ్ డీలర్‌ల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. వాస్తవంగా ఖాళీ అయిన రేషన్‌షాపుల డీలర్‌లను తక్షణమే భర్తీ చేసి ప్రజాపంపిణీ పథకం కింద పంపిణీ చేయాల్సిన రేషన్‌బియ్యం, పంచదారను వినియోగదారులకు పంపిణీ జరగాల్సి ఉంది.

## యాదగిరీశుని సేవలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్










# సంక్రాంతి శోభ

**(మొదటి పేజీ తరువాయి..)**

సాంప్రదాయాన్ని కొనసాగించారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, తెలంగాణ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేనారెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి తదితర దేవాలయాల్లో నిర్వహించిన గోదాదేవి కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో నిండిపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో ఆకర్షించాయి. మహిళలు ఎంతో ఆకర్షణీయంగా ముగ్గులను వేశారు. ఇది ఇలా ఉండగా చలికాలం వాతావరణంలో సూక్ష్మ క్రిములు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఈ క్రమంలో భోగి మంటలు వేయడంతో సూక్ష్మ క్రిములు అన్ని నశించిపోయి అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయి. పిల్లలకు భోగి పళ్ళు పోసేటప్పుడు రేగి పళ్ళు రాగి పైసలు పువ్వులు కలిపి తల చుట్టూ మూడుసార్లు తిప్పి తలపై పోస్తారు. కొన్నిచోట్ల రేగి పళ్ళు చిల్లర డబ్బులు కొత్త బియ్యం చెరుకు ముక్కలు పాల కాయలు పచ్చిశనగకాయలు పూల రేఖలు కలిపి పోస్తారు. దీంతో దృష్టి దోషం పోతుందని విశ్వాసం. రేగిపళ్ళలో ఔషధ గుణాలు ఉంటాయి. రేగి పండ్లు శరీరంలో వేడిని పుట్టించే రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. ఆకలి పుట్టిస్తాయి. రేగి పండ్లకు ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పండగపూట పిల్లలకు చిల్లర నాణేలతో కలిపి భోగి పండ్లు పోస్తారు. ఈ క్రమంలోనే భోగి పండుగకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. నేడు సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు జరుపుకోనున్నారు. సుదూర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్సాహాలతో సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకుంటారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రమణము అంటారు. ఈ సంక్రమణాన్ని సంక్రాంతి అంటారు. ఉన్న 12 రాశులలో సూర్యుడు ఏ రాశిలోకి ప్రవేశిస్తే ఆ సంక్రాంతి వస్తుంది. ప్రతినెల ఒక సంక్రాంతి ఉంటుంది. మూడు రోజులలో భాగంగా మొదటి రోజు భోగిమంటలతో రెండవ రోజు పొంగలి పిండి వంటలతో పితృదేవతల దేవుళ్ళ పూజలతో మూడవరోజు గో పూజలతో మాంస ప్రియులకు మంచి కూరలతో మూడు రోజుల పండుగ ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. మకర సంక్రమణంనుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. శారీరక పరిశ్రమకు పూజలకు సాధనలకు కృషికి అనువైన ఆవశ్యకత ఉన్న కాలం ఉత్తరాయణం. సంవత్సర కాలంలో ఆరు నెలల దక్షిణాయనం దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణం దేవతలకు ఒక పగలు. ఈ నేపథ్యంలో దేవతలు మేలుకునే కాలము ఉత్తరాయన పుణ్యకాలం. ఈ క్రమంలోనే ఉత్తరాయణం వరకు ఎదురుచూసి ఉత్తరాయణం ప్రవేశించిన తర్వాతే తనువు చాలించాడు భీష్ముడు. సూర్యుడు భూమి చుట్టూ పరిభ్రమించే మార్పు క్రమంలో తన చుట్టూ తాను కూడా తిరుగుతాడు. దీంతో సూర్యుడు ఆరు నెలలు ఉత్తరం వైపు ఆరు నెలలు దక్షిణం వైపు కనిపిస్తాడు. ఉత్తరం వైపు కనిపించటం ఉత్తరాయనమని దక్షిణ వైపు కనిపించటం దక్షిణాయనమని పేర్కొంటారు. ముఖ్యమైన సంక్రాంతిలలో మకర సంక్రాంతి మహా వైభవ సంక్రాంతి విష్ణు పది సంక్రాంతి ధను సంక్రాంతి కర్కాటక సంక్రాంతి ఉన్నాయి. సంక్రాంతి రోజు పిండి వంటలు చేసుకుని తింటారు. ధాన్యం వస్త్రాలు కూరగాయలు నువ్వులు చెరకు తదితర సామాగ్రి దానం చేస్తారు. గోదానం చేస్తే స్వర్గ ప్రాప్తి కలుగుతుందని విశ్వసిస్తారు. అంతేకాకుండా అరిసెలు బొబ్బట్లు చకినాలు సేమియా పాయసం పులిహోర గారెలు తదితర వంటకాలు సంక్రాంతి రోజున చేస్తారు. కొత్త దుస్తులను ధరిస్తారు. మకర సంక్రాంతి రోజు పితృ తర్పణాలు ఇస్తారు. గంగిరెద్దులవారు చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికి తిప్పుతూ డోలు సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత నృత్యాలను చేయిస్తారు. ఎంతో ఆకర్షణీయంగా నృత్యాలు ఉంటాయి. గంగిరెద్దులకు ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతూ మోకాళ్ళ మీద వంగటం లాంటి విద్యలు గంగిరెద్దులకు నేర్పుతారు. అయ్యవారికి దండం పెట్టు అమ్మవారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దులవారు సందడి చేస్తారు. కొత్త ధాన్యం రావడంతో వారికి అందజేస్తారు. హరిదాసులు కూడా సంక్రాంతి రోజు ప్రత్యక్షమవుతారు. హరిలో రంగ హరి అంటూ నడి నెత్తిపై నాసిక దాకా తిరుమణి పెట్టెలతో కంచు గజ్జలు గళ్ళు గళ్ళు మంటూ చిందులు తొక్కుతూ చేతుల్లో చిరుతలు కొడుతూ తలపై రాగి అక్షయ పాత్ర కదలకుండా పెట్టుకొని హరిదాసులు ఇళ్ళ ముందు ప్రత్యక్షమవుతారు.

మూడవ రోజైన కనుమ వ్యవసాయంలో తమకెంతో చేదోడు వాదోడుగా ఉన్న పశువులకు శుభాకాంక్షలు తెలవటానికి జరుపుకుంటారు. కోడి పందాలు నిర్వహించకుండా ప్రభుత్వము నిషేధించింది. వనభోజనాలు కనుమ రోజు నిర్వహిస్తారు. కనుమ రోజు మినుము తినాలని సామెత ఉంది. గారెలు చేసుకోవడం ఆనవాయితీ. కనుమ మర్నటి రోజున ముక్కనుమ అంటారు. దీనికి బొమ్మల పండుగ అని పేరు.

కనుమ రోజు మాంసాహారం తినడం ఆంధ్రలో అనవాయితీగా వస్తుంది. శాకాహారులు మాత్రం గారెలు తిని సంతృప్తి చెందుతారు. కనుమ రోజు ప్రయాణాలు చేయకూడదని సాంప్రదాయం కూడా ఉంది. ఈ మూడు రోజులు రకరకాల ముగ్గులు వాకిళ్ళ ముందు మహిళలు వేస్తారు. 9 గదుల ముగ్గు నవగ్రహాలకు సంకేతాలుగా చెప్పవచ్చు. రథం ముగ్గు కూడా వేస్తారు. మూడు రోజులు అందరూ సంతోషంగా ఆనందంగా పండుగను జరుపుకున్న తర్వాత సాగనంపేందుకు పుట్టిందే రథం ముగ్గు. ఆవు పేడతో చేసే గొబ్బెమ్మలు కృష్ణుని భక్తురాళ్లయిన గోపికలకు సంకేతం. గోపిక స్త్రీల రూపాయలకు సంకేతమే గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం. పిల్లలకు ప్రత్యేకమైన పండుగ సంక్రాంతి. పిల్లలంతా ఉదయం నుంచి సాయంత్రం వరకు గాలిపటాలతోనే గడుపుతుంటారు.

గాలిపటాల నెగరవేస్తూ ఆనందోత్సవాలతో వేడుకలను జరుపుకుంటారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో మృతి చెందిన వారు స్వర్గానికి వెళ్తారని హిందువుల నమ్మకం. ఆదిశంకరాచార్యుడు ఈ రోజునే సన్యాసం పుచ్చుకున్నాడు. ఆంధ్ర రాష్ట్రంలో సినీ నిర్మాతలు సినిమాలను సంక్రాంతి సమయంలోనే విడుదల చేయడము శుభప్రదంగా భావిస్తారు. గ్రామాల్లో సంక్రాంతి శోభ సంతరించుకుంది.

ఎక్కడ చూసినా సందడి కనిపిస్తుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో భోగి పండుగను ఘనంగా జరుపుకొని గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల విందుగా తిలకించి సంక్రాంతి కనుమ పండుగలను జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.

# హుజూర్‌నగర్‌కు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మంజూరు ఎప్పుడో..?

**- పెరుగుతున్న ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు**
**- ఇందిరా, పాత బస్టాండ్, లింగగిరి రోడ్లలో నిత్యం ట్రాఫిక్ పరేషాన్**
**- రహదారులపైనే అనుమతి లేకుండా వ్యాపారాలు**

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణీకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గకేంద్రంగా ఉన్న పాత తాలూకా అయిన హుజూర్‌నగర్ పట్టణ జనాభా 30వేలకు పైగా పెరగడంతోపాటు నియోజకవర్గవ్యాప్తంగా అనేక సిమెంట్ పరిశ్రమలు, రైస్ మిల్లులు, ఇతర వ్యాపార సంస్థల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు, ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా హుజూర్‌నగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. నూతన రోడ్డు నిర్మాణం జరిపి ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేసినా కొంత మంది ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతోపాటు తమ వ్యాపార దుకాణాలను, డబ్బాలను, తోపుడు బండ్లను, రోడ్ల మీదికి తీసుకురావడంపాటు రోడ్లనే పార్కింగ్‌గా మార్చడం, విపరీతమైన ఆటోలు పెరిగి ఇష్టం వచ్చినట్లుగా వాటిని సైతం రోడ్ల మీదనే పార్కింగ్ చేస్తుండటంతో రోడ్ల మీద ప్రయాణం చేసే పెద్ద పెద్ద వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియా ఆటోలకు, తోపుడు బండ్లకు, వీధి వ్యాపారాలకు అడ్డాగా మారడంతో పాత బస్టాండ్‌కు వచ్చే ఆర్టీసి బస్సులు వచ్చిపోయే సమయంలో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుంది. అంతేగాకుండా పాత బస్టాండ్ లోపల కొంత మంది ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆటోల అడ్డాగా మార్చి వ్యవహరిస్తుండటంతో ప్రయాణీకుల కోసం స్థలం లేక ఆర్టీసి బస్సులు 5 నిమిషాలు కూడా బస్టాండ్‌లో నిలిపి ఉంచలేని పరిస్థితి ఏర్పడుతుంది.



పట్టణంలోని ప్రధాన చౌరస్తా (అడ్డరోడ్డు) పూర్తిగా వ్యాపార కూడలిగా ఉండటంతో పాటు మిర్యాలగూడ, కోదాడ, మఠంపల్లి, మేళ్లచెరువులతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్ళ బస్సులు, లారీలు, ట్రాక్టర్లతో రద్దీగా మారి వచ్చిపోయే ఈ ప్రధాన సెంటర్‌లో ఎప్పుడు చూసినా ట్రాఫిక్ అంతరాయం తలెత్తుతుంది. ఇక్కడ కొంత మంది ప్రధాన రహదారిని తమ సొంత వ్యాపార అవసరాలకు ఆక్రమించుకొని అక్రమంగా డబ్బులు సంపాదిస్తుంటే వచ్చిపోయే వాహనాలకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అలాగే పొట్టి శ్రీరాములు సెంటర్ ద్వారా (లింగగిరి రోడ్డు) మేళ్లచెరువు, మఠంపల్లి తదితర ప్రాంతాలకు వచ్చిపోయే రహదారి పూర్తిగా కబ్జాలమయంగా మారింది. ఇక్కడ పట్టణంలోని లింగగిరి బైపాస్ రోడ్డుకు ఇరుపక్కలా వ్యాపారులు 10 అడుగుల ముందుకు రోడ్డుపైకి చొచ్చుకొని వచ్చి వ్యాపారాలు చేయడంతోపాటు కొంత మంది కూరగాయలు, పండ్ల షాపులు, చైనాబజార్, కిరాణం వ్యాపారాల యజమానులు, తోపుడుబండ్లను రహదారిని ఆక్రమించుకొని ఇక్కడ ఇష్టం వచ్చినట్లుగా తమ సొంత వ్యాపారాలు దర్జాగా చేసుకుంటూ ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోకుండా ట్రాఫిక్ సమస్యకు కారణమవుతున్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వ్యాపార దుకాణాల యాజమానులు ఎటువంటి పార్కింగ్ ప్రదేశాలు లేకుండా నిర్మాణాలు చేయడంతోపాటు ఉన్న కొంచెం రహదారిని సైతం అక్రమంగా ఆక్రమించి వ్యాపారం చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య నానాటికి పెరిగి పట్టణంలో ప్రతిరోజు ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరగడం హుజూర్‌నగర్‌లో పరిపాటి అయింది.

**ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు శూన్యం**

– హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రంలో ఇంత జరుగుతున్న పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యం. ఒకవైపు ఫుట్‌పాత్‌లు, రహదారుల ఆ క్రమణలు నానాటికి పెరిగిపోవడంను నియంత్రణ చేయాల్సిన మున్సిపల్ అధికారులు ఇటీవల ఫుట్‌పాత్‌లపై ఆ క్రమణలు తొలగించాలని పత్రికా ప్రకటనలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని రహదారిని, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వారు వైఫల్యం చెందారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయంలో ఒక అడుగు ముందుకు, 4 అడుగులు వెనక్కు అన్న చందంగా వ్యవహరిస్తున్నారే తప్ప పట్టణాభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. పాలకవర్గం సైతం కొంతమంది కబ్జాదారులకు కొమ్ముకాస్తూ పట్టణ అభివృద్ధి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇక ట్రాఫిక్‌ని నియంత్రణ చేయాల్సిన పోలీస్ అధికారులు, సిబ్బంది తక్కువగా ఉందని చెపుతూ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు వచ్చినప్పుడు మాత్రమే ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేస్తున్నారే తప్ప ఇందిరాచౌక్, పాతబస్టాండ్, లింగగిరి రోడ్డులలో ఉన్న ట్రాఫిక్‌ను నియంత్రణ చేయడం లేదని దీంతో వాహనాలు చేసే శబ్దాలకు చుట్టుపక్కల ఉన్న ప్రజలకు హారన్ సౌండ్లు, ట్రాఫిక్ సమస్యలు నిత్యం పరిపాటి అయిందని పేర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రానికి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు విషయంలో గతంలో కొంత మంది పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు వినతిపత్రాలు అందించినా జిల్లా, రాష్ట్ర పోలీస్ అధికారులు స్పందించకపోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తం అవుతుంది. అధికారులు ఇప్పటికైనా పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకొని ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి, ట్రాఫిక్ సమస్యల నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## ఖాళీలను భర్తీ చేసేది ఎప్పుడో ..?

**(మొదటి పేజీ తరువాయి..)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో గతంలో 481 రేషన్‌షాపులు ఉండగా, కొత్తగా ఏర్పాటైన 34 గ్రామపంచాయతీలలో వాటి సంఖ్య 515కు చేరింది. నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలు, ఐదేండ్ల పరిపాలన ముగిసి ఏడాది కావస్తున్నా కొత్తగా ఏర్పాటైన 34 గ్రామపంచాయతీల్లో రేషన్‌డీలర్లను భర్తీ చేయకపోతుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా నూతనంగా ఏర్పాటు కావాల్సిన 34 రేషన్‌షాపులతో పాటు మరో 60 షాపులు ఖాళీగా ఏర్పడడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 94 రేషన్‌షాపులు ఇంచార్జ్ రేషన్‌డీలర్ల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం భువనగిరి డివిజన్ పరిధిలో 60, చౌటుప్పల్ డివిజన్ పరిధిలో 34 డీలర్ పోస్టులు యేండ్ల తరబడి నుంచి ఖాళీగానే కొనసాగుతున్నా వాటిని భర్తీ చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం సైతం అటువైపు కసరత్తు చేయడం లేదు. ఇంచార్జ్ రేషన్‌డీలర్లతో ప్రతి నెల రేషన్ సరుకులను ఇంచార్జ్ రేషన్ డీలర్ల పర్యవేక్షణలో చేయాల్సిన పరిస్థితి దాపురించడంతో ఎప్పుడు వచ్చి ఏ రోజు రేషన్‌సరుకులు పంపిణీ చేస్తారో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో కొన్ని ప్రాంతాల్లో రేషన్ సరుకులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీల్లో 500ల రేషన్‌షాపుల ద్వారా ప్రతి నెల 2,16,841 రేషన్‌కార్డు లబ్ధిదారులకు సుమారుగా 4216 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉంది. వాస్తవంగా ఏ రేషన్ డీలర్ అయిన అనారోగ్యానికి గురై చనిపోతే సదరు కుటుంబ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో 94 ఖాళీలు ఏర్పడి యేండ్లు గడిచిపోతున్నా వాటిని భర్తీ చేయకపోతుండడంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి క్షేత్రస్థాయిలో ప్రతి నెల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లాలో ఖాళీలు ఏర్పడ్డ రేషన్‌డీలర్లను తక్షణమే భర్తీ చేసి నూతనంగా గ్రామపంచాయతీల్లోనే రేషన్‌సరుకులను భర్తీ చేసేలా జిల్లా ఆ శాఖ ఉన్నతాధికారులు ఏ మేరకు కసరత్తు చేపడతారో వేచి చూడాల్సిందే.

# మహిళలకు అన్ని రంగాల్లో సగభాగం కల్పించాలి

రైతు సంఘం జిల్లా సహకార దర్శి కత్తి శ్రీనివాసరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 13:** సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రంగాల్లో సగభాగం వాటా కల్పించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. హాలియాలో నాలుగో వార్డ్ లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన యాంత్రికరణతో పేద బడుగు బలహీన వర్గాల మహిళలకు ఉపాధి లేక వీధిన పడుతున్నారని మున్సిపాలిటీ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీలు వర్తింప చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐక్యతను పెంపొందించే రంగవల్లి కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన దాతలు బ్రహ్మ చారి, రమేష్, వీరారెడ్డి, వెంకట్రెడ్డి, వెంకటేష్, తదితరులకు ధన్య



వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, రైతు సంఘ నాయకులు ఆవుల రామ్ రెడ్డి, రేబెల్లి వెంకటేశ్వర్లు, కారంపూడి ధనమ్మ, పొదిలి వెంకన్న, కాట్నం వెంకన్న, రెడ్డిమల్లె సురేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తను ఓదార్చిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జనవరి 13:*



మండల పరిధిలోని రాజవరం గ్రామంలో బి.ఆర్.యస్ సీనియర్ కార్యకర్తసొడబోయిన శ్రీనివాస్ కి సంబంధించిన సుమారు లక్ష రూపాయల విలువగల గడ్డివాము ప్రమాదవశాత్తు దగ్ధం అవ్వగా విషయం తెలుసుకున్ననల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఓదార్చారు ఎమ్మెల్సీ తో పాటు.. మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్ మాజీ బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు బి.వి రమణ రాజు మండల బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకటరెడ్డి సీనియర్ నాయకులు తెరా రాఘవ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు చుక్క లచ్చయ్య మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పుల్లం రాజు బి.ఆర్.యస్ నాయకులు నరసరాజు చింతకాయల నరసింహా గురవయ్య ఎంసీకేఆర్ యువసేన నాయకులు ఇసుక మల్లి గడ్డమీది నాగార్జున లింగాల శంకర్ పోలేపల్లి అంజి గ్రామ బి.ఆర్.యస్ పార్టీ నాయకులుకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మున్సిపాలిటీ ఐదో వార్డులో ఘనంగా భోగి సంబరాలు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 13*

నాగార్జునసాగర్ హిల్ కాలనీలో గత 20 సంవత్సరాల నుండి కుడిపూడి సత్యనారాయణ సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భోగి పండుగ నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం కూడా వారి ఆధ్వర్యంలో భోగి పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ హీరే కారరమేష్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని నందికొండ మున్సిపాలిటీ ప్రజలకు పార్టీ శ్రేణులకు వార్డు సభ్యులకు అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరు కూడా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు పత్తి రాంబాబు



ప్రెస్ శ్రీను అనంతుల శంకరయ్య చిట్టిబాబు కిరణ్ హేమంత్ సిపిఐ పార్టీ నాగార్జున మంజుల జనార్ధన్ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి సూర్యాపేట సిడిపిఓ కె సాయి గీత తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గోదా రంగనాయకుల స్వామి కళ్యాణం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 13:*



హాలియాలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం గోదా రంగనాయకుల స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు . చిట్టిపోలు యశ్వంత్ ప్రీతి దంపతులు స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలను సమర్పించగా స్థానిక పూజారులు వెంకటాచార్యులు, రమణాచార్యుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని సంప్రదాయ బద్దంగా కనుల పండుగగా నిర్వహించారు. నెల రోజులపాటు తిరుప్పావై పూజలు నిర్వహించిన మహిళా భక్తులు అలాపించిన పాటలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, హాలియా పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, రవీందర్, రేపాల రమేష్, హేమంత్, రంజిత్, కోలాటం శంకర్, మహిళలు గార్లపాటి శోభా, చిట్టిపోలు పద్మ, శైలజ, రాజ్యలక్ష్మి , పద్మావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గోదాదేవి కళ్యాణం

*నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త*

మండలంలో పలు ఆలయాల్లో సోమవారం గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసంలో భాగంగా డిసెంబర్ 16న ధనుర్మాస వేడుకలు ప్రారంభమయ్యాయి. గోదాదేవి కళ్యాణం తో ధనుర్మాస వేడుకలు ముగి సాయి. నెల రోజులపాటు ఈ వేడుకలు ఘనంగా చేపట్టారు. రోజుకో పాశురం చదువుతూ అమ్మవారికి పూలు పండ్లు గాజులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భోగి సందర్భంగా గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. నడిగూడెం శ్రీ కోదండరామ స్వామి, సిరిపురం, రత్నవరం, గోపాలపురం, ఈకే పేట, శ్రీరంగాపురం, వల్లపురం తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో గోదాదేవి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో కళ్యాణాన్ని చేశారు. సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన కళ్యాణాన్ని భక్తులు కన్నుల విందుగా తిలకించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఆలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. గోదాదేవి కళ్యాణం సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.



# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

*గరిడేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ గ్రామంలో ఆదివారం రాత్రి అనుమానస్పద స్థితిలో ఒక మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణంలోని శివాజీ నగర్ కు చెందిన నందిపాటి శోభ గత రెండు నెలలుగా గరిడేపల్లి మండలం ఎల్బి నగర్ గ్రామంలో నివాసం ఉంటుంది. 2011 సంవత్సరంలో సూర్యాపేటకు చెందిన రాజు అనే వ్యక్తితో వివాహం జరిగింది. అనంతరం కొంతకాలంగా భర్త రాజుకు దూరంగా ఉంటున్న శోభ ఎల్బీనగర్ లో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటుంది. ఈ క్రమంలో శోభ తన ఉన్న ఇంటిలో అనుమానస్పద స్థితిలో చనిపోయి ఉన్న విషయాన్ని గమనించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయంపై శోభ తండ్రి పిడమర్తి వెంకటయ్య తన కూతురు మృతిపై అనుమానాలు ఉన్నాయని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం శోభ కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఆయన తెలిపారు.

## మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్

*గరిడేపల్లి జనవరి 13 ప్రభాతవార్త*

పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడు తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. కీతవారిగూడెం గ్రామంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి అనుమానస్పదంగా ఉండటంతో పోలీసులు పట్టుకొని విచారించగా సదరు వ్యక్తి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా గుర్తించారు. కీతావారి గూడెం గ్రామానికి చెందిన దండుగుల జాన్ అనే వ్యక్తి కీతవారిగూడెంలోని మీసేవ వద్ద ఒక మోటార్ సైకిల్, కోదాడ పట్టణంలో మరొక మోటార్ సైకిల్ ను దొంగలించినట్లు పోలీసుల విచారణలో బయటపడ్డట్టు తెలిపారు. ఈనెల ఏడవ తేదీన కీ తావారిగూడెంలోని మీసేవ వద్ద ఉన్న హీరో హోండా ను అదే రోజు కోదాడ పట్టణంలో మరొక మోటార్ సైకిల్ ను జాన్ దొంగిలించినట్లు పోలీస్ విచారణలో వెల్లడైందని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దొంగతనానికి పాల్పడిన జాన్ ను రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడిన దొంగను పట్టుకోవడంలో గరిడేపల్లి పోలీసులు చూపిన చొరవపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

## సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

*మునగాల జనవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు అని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినంలో భాగంగా భోగి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో రత్నమాల జ్ఞాపకార్థం అమ్మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్లెల్లో ఆచార సాంప్రదాయాలు పండుగ రోజుల్లో కనిపిస్తాయి అన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో ముగ్గుల పోటీల్లో పాల్గొనటం హర్షనియమన్నారు. మహిళల్లో రంగవల్లుల ప్రతిభ గుర్తించేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సామాజిక కార్యకర్త గంధం సైదులు ఫౌండేషన్ నిర్వాహకులు ఎల్వీ ప్రసాద్ ,శాఖమూడి అప్పారావు లకుమారపు నాగరాజు జడ్జిలుగా స్వర్ణలత విజయ శ్వేత అమ్మ నాన్న ఫౌండేషన్ యూత్ లక్ష్మణ్ విజయ్ వినయ్ అఖిల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త*

మహిళల ఆర్థికాభివృద్దే తెలంగాణ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. మండలం లోని గ్రామాల్లో మహిళలకు రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల ఆదేశాను సారం సోమవారం నడిగూడెం మండలానికి సంబంధించిన మహిళలకు ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలిపారు యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో ప్రవేశపెట్టిందని ఈ పథకంతో ఎంతోమందికి ఉపాధి కలుగుతుందన్నారు. పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ పథకం కింద ఎన్నో పనులు చేపడుతుండడంతో ఉపాధి కూలీలకు సంవత్సరంలో వంద రోజులు పని దొరుకు తుందన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి



నళిని వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, రామిని విజయవర్ధన్ రెడ్డి, గోపాలదాసు గోవిందు, పోలంపల్లి వీరయ్య, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# మండలంలో భోగి సంబరాలు

*నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త*



మండలంలో సంక్రాంతి పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే వేడుకల్లో భాగంగా సోమవారం భోగి పండుగ ఘనంగా భక్తిశ్రద్ధలతో మండలంలో ప్రజలు జరుపుకున్నారు. తలంటు స్థానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. వేకువజామున భోగి మంటలు వేసుకున్నారు. పిల్లలు పెద్దలు భోగి మంటలను కాపుకున్నారు. భోగి పండుగ ప్రాధాన్యతను వేద పండితులు తెలియజేశారు. దక్షిణాయనం పూర్తయి ఉత్తరాయణం భోగి రోజే ప్రారంభమవుతుంది. వాతావరణం లో మార్పులు ఏర్పడతాయి. ఉదయం మూడు రేగి పండ్లు నెత్తిపై పెట్టుకుని తలంటి స్నానము ఆచరించారు. ఆలయాలకు వెళ్లి గోదాదేవి కళ్యాణాన్ని తిలకించారు. నడిగూడెం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సారంగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అభిషేకాలు చేశారు. పంచామృతాలతో చేసిన అభిషేకాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమేశ్వరుడు కృపకు పాత్రులయ్యారు. పుష్య మాసంలో సోమవారము రోజున భోగి పౌర్ణమి తిథి ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో శివుని పూజిస్తే మంచి జరుగుతుందని ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ తెలిపారు. దీంతో మండలంలోని పలు శివాలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కనుల విందుగా తిలకించారు. ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# మేమెంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

**బీసీ రిజర్వేషన్ పై రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీసీ నేత ధనుంజయ నాయుడు**

**అనంతగిరి జనవరి 13 ప్రభాత వార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణన ప్రకారం మేం ఎంతో మాకంత రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బీసీ నాయకులుగా చెప్పుకుంటున్న వారు బీసీలకు 42/50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని హైదరాబాదులో కూర్చుని తరచూ పత్రిక ప్రకటనలు గుప్పిస్తున్నారని,కానీ ఎవరి దయాదాక్షిన్యాలు బీసీలకు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జన గణనలో ఏ కులం వారికి ఎంత శాతం జనాభా ఉందో అంతే శాతం రిజర్వేషన్ కల్పించాలని,తద్వారా బీసీలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కోసం చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.తరచూ పార్టీ



మారే బీసీ నాయకులు,తరచూ సంఘాలు మారి కొత్త కొత్త సంఘాల పేరుతో పత్రిక ప్రకటన ఇచ్చే బీసీ నాయకులు, ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.42 శ్నాత బీసీల ఆకాంక్ష కాదని,జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్ కావాలని బీసీల ఆకాంక్ష అని అందుకోసం త్వరలో హైదరాబాదు కేంద్రంగా రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సుందరయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి,కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం,కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

*మునగాల జనవరి 13 ప్రభాతవార్త*

ఘనంగా గోదాదేవి కల్యాణాన్ని మండల పరిధిలోని భరఖత్ గూడెం, మాధవరం నేలమర్రి నర్సింపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గోదాదేవి కల్యాణాన్ని వేద మంత్ర పండితో ఉచ్చరణ మధ్య వైభవపేతంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మునగాల మండలంలోని పలు గ్రామాల నుండి దేవాలయానికి చేరుకొని తిలకించడం జరిగింది. బరాకది గూడెంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంలో మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్చార్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత

**కోదాడ, జనవరి 13, ప్రభాతవార్త:** పట్టణంలోని 34 వ వార్డులో కౌన్సిలర్ గంధం యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవేటి రామారావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయ మన్నారు. పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టి మహిళలు అందరికీ బహుమతులు అందించడం అభినందనీయం అన్నారు. నాయకులు మహబూబ్ జానీ, ఎర్నేని బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు, ఏపూరి రాజు, చింతాబాబు మాదిగ, కాంపాటి శ్రీను, గుండె పంగు రమేష్,సోమపొంగు పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ వార్త



# కన్నుల పండుగగా గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

*కోదాడ, జనవరి 13, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు లక్ష్మణాచార్యులు వేద మంత్రాలతో కళ్యాణ క్రతువు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారిని శ్రీ రంగనాథుడిగా, అమ్మవారిని గోదాదేవిగా కళ్యాణ మూర్తులుగా అలంకరించి శేష వాహనంపై వేంచింపజేసి ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధన, మహా సంకల్ప, కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ తలంబ్రాలు సమర్పణ వంటి వైదిక క్రతువులను కనుల పండుగగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ అమరానాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు, మాల్యాద్రి వెంకటనర్సమ్మ, ఉపేందర్ రజిత దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. గుండపనేని వేణుగోపాలరావు దంపతులు స్వామివారికి రెండు లక్షల విలువైన వెండి ఆభరణాలు, గంధం సైదులు సత్యావతి దంపతులు మంగళసూత్ర గొలుసులు సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు యాదా శ్రీనివాసరావు, నందుల లక్ష్మీనరసింహా శాస్త్రి, గుండపనేని నరసింహారావు, వేణుగోపాలరావు, సింగరయ్య, ఉపేందర్, సమత ఏడుకొండలు, మాల్యాద్రి, వీరబాబు, వెంకన్న మరియు హరిహర భజన మండలి మహిళా భక్తులు పాల్గొన్నారు. మహిళలు ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు, గోదా మంగళహారతులు భక్తులను ఆకట్టుకున్నాయి.

# నారాయణగూడెంలో ముగ్గుల పోటీలు

*మునగాల జనవరి 13 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నారాయణగూడెంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎంపీపీ చింత రాధారెడ్డి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ గెలుపు ఓటమిలను మహిళలు సమానంగా స్వీకరించాలన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైనా సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు రంగవల్లులు ప్రదర్శించిన తీరు కన్నుల పండుగ గా ఉందన్నారు. అత్యధిక సంఖ్యలో మహిళా హాజరు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, ది మునగాల పబ్లిక్ స్కూల్ చైర్మన్ గడ్డం లింగయ్య బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్, గోపిరెడ్డి జమ్మిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి వీరారెడ్డి , నాగిరెడ్డి, అంజిరెడ్డి, చెన్నారెడ్డి, లచ్చిరెడ్డి, రాంబాబు గౌడ్, వెంకన్న, సైదిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గోదాదేవి, వేణుగోపాలస్వామి కళ్యాణం

*గుండాల, జనవరి 13 ప్రభాతవార్త*

:మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో సంక్రాంతి పండుగ భోగి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు రమేష్ శర్మ ,అనిల్ శర్మ ల మంత్రోత్సవాల తో గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్యాణం మహోత్సవ సందర్భంగా దేవన బోయిన ఐలయ్య భార్గవి ,సూదగాని యాదగిరి సతీ సమేతంగా కళ్యాణంలో కూర్చుని తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు .ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో గోవిందా, గోవిందా నామస్మరణంతో పాటు శ్రీరామ నామ స్మరణ తో మారుమోగింది .అనంతరం భక్తులకు తీర్థ



ప్రసాదాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో అట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,బుక్క బాల్ లింగం, ఉపేంద్ర చారి, ఆవుల సురేందర్ ,సాయి తేజ, వెంపటి సురేష్ ,ఎన్. వెంకట్ లక్ష్మి ,నరేష్, విజయ రెడ్డి ,రామచంద్రు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రిలో అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం

*వలిగొండ జనవరి 13 ప్రభాతవార్త*

:మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాస వ్రత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకుల,వేద పండితుల మంత్రోత్సవాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మిరెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు లు అందజేశారు. భక్తుల కనిపింపుకు "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్" నల్లగొండ వారిచే కూచిపూడి, భరతనాట్యం నిర్వహించారు. చిందు యక్షగాన కళాబృందం వారిచే "మాయ సుభద్ర" నాటకాన్ని నిర్వహించారు. కళ్యాణ అనంతరం భక్తులకు జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బద్దం పుల్లారెడ్డి దంపతులు అన్న ప్రసాద



వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కొణితాల కరుణాకర్, అరూరు వెంకటేశం, రేఖల ప్రభాకర్, మైల అంజయ్య, బండి రవికుమార్, గుండు జగన్మోహన్ రెడ్డి, అంబాల ఊశయ్య, ఈతాప రాములు, జక్కల కేతమ్మ, కొమిరే బాలేశ్వర్, డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, గ్రామస్తులు, భక్తులు దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*మోత్కూర్ జనవరి 13 ప్రభాతవార్త.*



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి సోమవారం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని మిత్ర యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు పేదలకు అన్నదానం చేసి అనంతరం క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీ నరసింహా రెడ్డి మిత్ర యూత్ క్లబ్అధ్యక్షుడు బత్తిని శ్రీశైలం ఉపాధ్యక్షుడు కొనతం సత్తయ్య ప్రధాన కార్యదర్శి పయ్యముల శీను కోశాధికారి ఏల నాగేష్ సహాయ కార్యదర్శి గోడిశాల శ్రీను ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి సతీష్ కార్యవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తన శ్రీనివాస్ రెడ్డి క నుకు సత్తయ్య పిట్టల బాలయ్య తాడూరి నరేందర్ కొయ్యలకారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గోదాదేవి కల్యాణ మహోత్సవం

*బీబీనగర్ జనవరి 13, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ టం టం లక్ష్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పంజాల సత్తయ్య గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో గోదా రంగ స్వామి కళ్యాణం

*మోత్కూర్ జనవరి 13 ప్రభాతవార్త*

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో తిరుపతి వెంకటేశ్వర ఆలయం లాగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో సోమవారం గోదా రంగస్వామి కళ్యాణం భక్త జన సంద్రం మధ్యన ఘనంగా నిర్వహించారు నిర్మాణ దాత ఎగమాటి రామిరెడ్డి అరుణ దంపతులు స్వామి వారికి పూజాలంకరణతో కళ్యాణం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

*బీబీనగర్ జనవరి 13, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఎస్సీ బాలుర హాస్టల్ వద్ద ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మందకిరణ్ లోక్దాస్ పవన్ తో పాటు, ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా అరుణ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు. మొదటి బహుమతిగా ఎండి సోనీ రెండో బహుమతి భాగ్యలక్ష్మి మూడో బహుమతి సరిత గెలుపొందారు. కిరణ్ పవన్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం తీసుకువచ్చిన నిర్భయ, దిశా చట్టాలను పకడ్బందీగా




అమలు అయ్యే విధంగా చూడాలని గంటలో నిమిషానికి 12 మంది మహిళల మీద దాడులు దౌర్జన్యాలు వేధింపులు జరుగుతున్న అనేకమంది గృహింసకు లోనవుతున్న బయటికి రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రభుత్వ పథకాలు మారుతున్న మహిళలపై జరుగుతున్న హింస దాడులు ఆగడం లేదని వారు అన్నారు. పేరుకే ప్రభుత్వాలు చట్టాలు చేస్తున్నాయి తప్ప వాటి అమలు విషయంలో చిన్నచూపుతో ఉన్నారని వారు అన్నారు. పాలక ప్రభుత్వాలు మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ పొట్ట యాదమ్మ, సిఐటియు క్లస్టర్ కార్యదర్శి కందాడ దేవేందర్ రెడ్డి, బండారు శ్రీరాములు, లోకదా శ్రీధర్ బండారు భగత్, లోకదాస్ సిద్దు తదితరులు ఉన్నారు.




## ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

*రామన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త*

మండలంలోని కొమ్మయిగూడెం గ్రామంలో ఆదర్శ యూత్ నాయకులు వీరమల్ల సంపత్ ఆధ్వర్యంలో సోమవారం ముత్యాల ముగ్గులపోటీలు నిర్వహించగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు మొదటి బహుమతి చీమలపాటి కృష్ణవేణి, ద్వితీయ బహుమతి ఆగు జ్యోతి, తృతీయ బహుమతి బాలగోని తేజశ్రీ గెలుపొందారు. మొదటి బహుమతి దాత అంతటి నరసింహ, ద్వితీయ బహుమతి దాత ఎర్ర శేఖర్ గౌడ్, తృతీయ బహుమతి దాత వీరమల్ల రామలక్ష్మయ్య మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూనురు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్, బోయపల్లి గణేష్, వీరమల్ల సత్యనారాయణ, వీరమల్ల నర్సింహ గౌడ్, మోటే నరేష్, వీరమల్ల శివ గౌడ్, బోయపల్లి అజయ్, అంతటి గణేష్, వీరమల్ల లింగస్వామి, వీరమల్ల పరుశురాములు, గొలగోని ప్రకాష్, గిరుకల లింగస్వామి, మహిళలు భారతరాజు రజిత సురేఖ జ్యోతి బోయపల్లి శ్రీదేవి అంతటి చందన వీరమల్ల భార్గవి,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

*ఆత్మకూరు(ఎం ) జనవరి 13 ప్రభాతవార్త:*

మండలంలో సంక్రాంతి భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.మహిళలు వేకువజామునే లేచి తలంటు స్నానాలు వాకిళ్లలో ముత్యాల ముగ్గులు వాటి మధ్య ఆవు పేడతో తయారు చేసిన గొబ్బిల్లు వాటి చుట్టూ నవధాన్యాలు,రేగు పండ్లు,బంతిపూలు,గరక పోసలు పెట్టి వాకిళ్లను అందంగా తీర్చిదిద్దారు. ఉదయం ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.పెద్దలు , చిన్నారులు పతంగులతో సందడి చేశారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*ఆత్మకూరు(ఎం) జనవరి 13 ప్రభాతవార్త:*

మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఆలేరు శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పర్యవేక్షణలో రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా సోమవారం పార్టీ కార్యకర్తల సమక్షంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భోగి సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.ఇప్పటికే గ్రామ అభివృద్ధి కోసం ఎన్నో పనులు చేశానని ఇక ముందు కూడ చేస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి,సింగల్ విండో తండ నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సామా నల్లారెడ్డి,వార్డుమెంబర్ సోలిపురం నరసింహారెడ్డి,ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నబోయిన రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంటిపెల్లి సూరయ్య,లోడి మచ్చగిరి,సాయిని అశోక్,అంబోజు స్వామి,యూత్ కాంగ్రెస్ నాయకులు అచ్చిరెడ్డి,లోడి నరేష్,మేడి స్వామి, గుండెబోయిన నవీన్,లోడి రాజు,ఎస్కే జావిద్,వస్పరి కిరణ్,కన్నబోయిన మచ్చ గిరి,వస్తుపుల నవీన్,యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి భావంను పెంపొందించుకోవాలి

*రామన్నపేట,జనవరి 13 ప్రభాతవార్త*

ప్రజలు భక్తి భావంను పెంపొందించు కోవాలని సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గుత్తా నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని నిదానపల్లి మల్లన్న గుట్టపై భోగి పర్వదినమున పురష్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరిన కోరికలు తీర్చే శ్రీ మల్లికార్జున స్వామి కొలువై ఉన్న మల్లన్న గుట్ట అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండా బుచ్చిబాబు,వివిధ పార్టీల నాయకులు యువకులు పాల్గొన్నారు



# క్రీడలతో ఆత్మస్థైర్యం పెరుగుతుంది

..ఎస్ఐ ఇరుగు రవి

**మునుగోడు,జనవరి13,ప్రభాతవార్త:** యువతీ యువకులకు క్రీడలవల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందని మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి అన్నారు. మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామంలో డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా సోమవారం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్ల మహేష్,సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామితో కలిసి ఆయన క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవి మాట్లాడుతూ యువకుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి డివైఎఫ్ఐ మంచి ప్రయత్నం చేస్తుందని కొనియాడారు.రాష్ట్ర స్థాయిలో యువతీ యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. కుల మత బేధాలు లేకుండా యువకులందరూ క్రీడల్లో పాల్గొనాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ , మద్యంకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గెలుపు ఓటమిలను ప్రతిక్రీడాకారుడు సమానంగా స్వీకరించాలని ,దేశ భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందన్నారు.అనంతరం



డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్న యువతీ యువకులకు స్వాగతం పలుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడాప్రాంగణాలను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిందని, అట్టి మైదానాలలో క్రీడా సామాగ్రీ లేకపోవడం చాలా దురదృష్టకమన్నారు.క్రీడా ప్రాంగణాలు గ్రామ యువతకు ఉపయోగం లేకుండా పోతున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో నైపుణ్యం కలిగిన యువతీ యువకులు చాలామంది ఉన్నారని,వారి నైపుణ్యాన్ని వెలికి తీయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని విమర్శించారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివై ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి,ప్రజా సంఘాల నాయకులు పగిళ్ల మధు, వరి కుప్పల ముత్యాలు, నారబోయిన నరసింహ, బొందు అంజయ్య, అయితగోని యాదయ్య, పగిళ్ల పరమేష్, పగిళ్ల యాదయ్య, బొందు ముత్యాలు, కట్ట మారయ్య, డివైఎఫ్ఐ నాయకులు కట్ట అంజనేయులు, కట్ట లింగస్వామి,కట్ట వెంకన్న, వనం సంపత్,కుక్కల బాలస్వామి,కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్‌సాగర్,కుక్కల కార్తీక్,పగిళ్ల సాయితేజ, బయ్యా సురేష్,సింగవంగా నరేష్, దినేష్, బొందు రాజు,మాదరగోని కిషోర్, అరవింద్‌రెడ్డి, క్రీడాకారులు, గ్రామ పెద్దలు ,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడోత్సవాలు

**చండూరు/గట్టుప్పల్,జనవరి13,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ తెరట్‌పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో క్రీడోత్సవాలలో భాగంగా వాలీబాల్ పోటీలను సోమవారం నిర్వహించారు.ఈ పోటీలను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు లెనిన్ గువేరా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నిరంతరం విద్యార్థి,యువజన సమస్యలపై పోరాడుతుందని ,అంతేకాకుండా యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం క్రీడలకోసం క్రీడాస్థలాలను ఏర్పాటు చేయాలన్నారు.గత ప్రభుత్వం క్రీడాస్థలాల పేరుతో బోర్డులను నాటిందితప్ప ఎక్కడా క్రీడా స్థలం అభివృద్ధి



చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం క్రీడా స్థలాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, తేరాట్‌పల్లి మాజీ ఎంపిటిసి గొరిగె సత్తయ్య,సింగిల్ విండో డైరెక్టర్ అచ్చిన శ్రీను,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,ప్రజా సంఘాల నాయకులు కట్ట శ్రీను,పబ్బు మారయ్య,వల్లూరు శ్రీశైలం,పగిళ్ల శ్రీశైలం,గిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి దాతలు విరాళం అందజేత

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాసం సందర్భంగా శ్రీగోదాదేవి రంగనాథ స్వామి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి వేద మంత్రారణలతో కళ్యాణోత్సవంను ఆలయ అర్చకులు పాండురంగాచార్యులు, కారంపూడి ప్రశాంతాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి పట్టు వస్త్రములు, మంగళసూత్రం, వెండి గాయత్రిని దుబ్బాక అనిల్ రెడ్డి వాసన్యలు ఆందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుల వసతి గృహం నిర్మాణానికి గాను దుబ్బాక నర్సింహ్మారెడ్డి, విద్యుల్లత దంపతులు రూ.50వేలు, ముషం వేణుమాధవ్ నిర్మల, పుట్టపర్తిని భిక్షపతి ప్రమీల, ఇమ్మడి కృష్ణమూర్తి లక్ష్మమ్మ, కర్నాటి సోమశేఖర్ జయలక్ష్మీ దంపతులు రూ.25వేల చొప్పున అందజేశారు.

## ఘనంగా భోగి వేడుకలు

**మునగాల జనవరి 13 ప్రభాతవార్త**



మునగాల మండలంలో భోగి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పెద్ద భోగిమంటలు వేసి భోగి పండుగ వేడుకలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భోగి పండుగ సందర్భంగా చిన్న పిల్లలకు భోగి పండ్లు పోయడం జరిగింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందించడం జరిగింది. మహిళలు వారు వారి ఇండ్ల ముందు భోగి కుండలతో కూడిన ముగ్గులతో రంగులు దిద్దడం జరిగింది. రంగులు దిద్దిన తీరు పలువురు ఆకట్టుకున్నాయి.

## ముగ్గుల పోటీలు

**నడిగూడెం, జనవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో సోమవారము కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి ప్రతిభను చాటుకున్నారు. న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి బహుమతులను ప్రకటించారు. మహిళలు పోటీలను సద్వినియోగం చేసుకొని ప్రతిభను చాటుకోవాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవిందు, ప్రసాదు, ఉప్పలయ్య, వీరబాబు, రాజు, సత్యం, పిచ్చయ్య, శ్రీను, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.






## పొగమంచుతో నిండిన రోడ్లు

..ఇబ్బందులతో వాహనదారులు

**చండూరు రూరల్,జనవరి13,ప్రభాతవార్త:** చండూరు మండలంలో సోమవారం పొగమంచు కురవడంతో రోడ్లు కనబడక వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక వాహనచోదకులు ఇబ్బంది పడుతూ డ్రైవింగ్ చేయాల్సివచ్చింది.ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ వెళుతున్నారు.ఉదయం 6 గంటలు మొదలుకొని 10 గంటలవరకు పొగమంచు కారణంగా వ్యవసాయ కూలీలు,వివిద పనులపై బయటకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ వెళ్లారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో నెమ్మదిగా వెళ్లక తప్పలేదు.కాగా ప్రజలు చాలావరకు ఇబ్బందితో చలితో ఇంట్లోనే ఉంటున్నారు. కాగా భోగి పండుగ రోజు ఉదయం రోడ్లమీద ప్రజలు కనబడలేదు. పొగమంచుతో తడిచిపోతున్నారు.చలిమంటలు వేసు కుంటుంటే మంచు కురవడంతో ప్రజలు ఆశ్చర్యపోతూ ఇలాంటి మంచు ఎప్పుడూ కురవలేదని,ఉదయం మొదలయ్యే మంచు 10 గంటలైనా తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చలి మంటలకు బదులుగా మంచుపొగ కమ్మడంతో భోగిమంటలు ఎవరూ వేయలేదు.

## గౌడ ఉద్యోగుల ఆర్థిక సహాయం

**కట్టంగూర్, జనవరి 13, ప్రభాతవార్త**



కట్టంగూర్ గౌడ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కట్టంగూర్ పట్టణ కేంద్రానికి చెందిన ఇటీవల మృతి చెందిన గుండగోని పద్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. కుటుంబానికి 15 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ కంట్రోలర్ ఐతగోని రాములు, విశ్రాంత ఉపాధ్యాయులు యర్కల సత్తయ్య, చేనగోని శ్రీనివాస్, పోలగోని రవికుమార్ గౌడ్, ఐతగోని సైదులు గౌడ్, పోగుల నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :**



ఆటలు క్రీడాకారుల్లో స్నేహ సంబంధాలు పెంపొందించడంతో పాటు, చక్కని శరీరాకృతి నిర్మాణానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అంతటి నర్సింహ్ గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని వెలిమినేడు గ్రామంలో మిత్రసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశబోయిన నర్సింహా, నాతి కిరణ్, బీఆర్ఎస్ నాయకులు నాతి శ్రీనివాస్ నిర్వాహకులు దేశబోయిన లింగస్వామి, రూపని అజిత్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి దారి చూపుదాం భావితరాలకు చెప్పండి నేపథ్యం

## నేడే మకర సంక్రాంతి

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త : సంక్రాంతి పేరులోనే కాంతి దాగి ఉంది. అందరి జీవితాల్లో వెలుగులు పంచేది ఈ పర్వదినం. ప్రకృతి అనుబంధాన్ని ఇనుమడింపజేసేది ఈ సంబురం. పంట దిగుబడులు, పిండి వంటలు, రంగవల్లులు, సూర్యుడి ప్రయాణ గమనం.. ఇలా ప్రతి అంశాన్ని స్పృశించే నేపథ్యం ఉన్న తెలుగువారి పెద్ద పండుగ ఇది.ఇందులో అంతర్లీనంగా దాగి ఉన్న విషయాలను భావితరాలకు చెప్పాల్సిన అవసరం ఉంది. మూడు రోజుల పండుగ ఆచరణలో నేటితరం పిల్లలను భాగస్వాములను చేస్తూ అంతరార్థాన్ని వివరించి సంప్రదాయాలను కొనసాగించేలా ప్రయత్నించాల్సిన తరుణమిది.**

### ఊరంతా సంకీర్తనలు..



గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు సంక్రాంతి శోభను మరింత ఇనుమడింపజేస్తాయి. ఈ కీర్తనలు భగవంతుడిపై భక్తి పారవశ్యాన్ని పెంపొందిస్తాయి. ఈ తరం పిల్లలు ఎక్కువగా ఆధునిక సంగీతం వింటూ కాలక్షేపం చేస్తున్నారు. హరిదాసు కీర్తనలు వినిపించి వాటిలోని మాధుర్యాన్ని, అంతర్యాన్ని వివరించే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

### ధాన్యరాశులు..



కొత్త పంటలు ఇంటికి చేరుకునే క్రమంలో వ్యవసాయ నేపథ్యాన్ని వివరించవచ్చు. పిల్లలను పొలాల్లోకి తీసుకెళ్లి పంట దిగుబడులతో పాటు రైతుల అనుభవాలను చెప్పాలి. ఆ పంటలతోనే మన పూర్వీకులు వేసిన మార్గం తోనే.. ఈ స్థితికి చేరుకున్నామనే వాస్తవాన్ని వారికి వివరించాలి.

### రంగవల్లులు..




ఇంటి ఎదుట కల్లాపి చల్లి వాకిలి నిండా ముగ్గులు వేస్తుంటారు. అందులో తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తుంటారు. ఒకరి కంటే ఒకరు మిన్నగా వేస్తూ పోటీ పడే తీరు అబ్బుర పరుస్తుంది. కళాత్మకతకు అద్దం పడుతుంది. ఇంట్లోని ఆడపిల్లలంతా కలిసి ముగ్గువేయడంలో సహ కరించుకోవడం.. పరస్పర సహకార నైపుణ్యాన్ని చాటుతుంది. పిల్లల కేరింతలు పండుగ సందడిని రెట్టింపు చేస్తుంటాయి

### . పిండివంటలు..



కాలానికి అనుగుణంగా వచ్చే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ఆయా పండుగలకు ప్రత్యేక వంటకాలను నిర్దేశించారు. ప్రధానంగా ఈ వంటలం ఆరోగ్యంతో ముడిపడి ఉంటాయి. సంక్రాంతికి చేసే సకినాలు, అరిసెలు, గారెల్లో ఎక్కువగా నువ్వులు వినియోగిస్తారు, ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

### సూర్యుడి గమనం..



సూర్యుడు ధనురాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. దక్షిణాయానం పూర్తి చేసుకుని సూర్యుడు ఉత్తరాయణం ప్రారంభిస్తాడని చెబుతారు. ఇలా సూర్యగమనాన్ని తెలియజెప్పేదే సంక్రాంతి. పిల్లలకు ఈ విషయాలను తెలియజేస్తే.. ఖగోళ శాస్త్రమే కాకుండా ఇతర శాస్త్రాలపై మక్కువ పెంచుకోవడానికి అస్కారముంటుంది.

### పూజా విధానాలు..



వాకిట్లో గొబ్బెమ్మలు, పూల అలంకరణ, భోగి మంటలు, భోగి పండ్లు పోయడం, లక్ష్మీదేవి, పశువృషభాలను పూజించడం.. ఇలా మూడు రోజుల పాటు. సాగే పూజలు అధ్యాత్మిక శోభను తీసుకొస్తాయి. ప్రతీది ఒక ఐక్యత, పరస్పర గౌరవం వంటి ఎన్నో విలువైన పాఠాలు నేర్పిస్తాయి. వీటిని వారికి అలవాటు చేయాలి. ఇలా ప్రాంతానికో తీరుగా నిర్వహించినా ఆత్మీయ అనుబంధాలకు, ఆరోగ్య సంరక్షణ, ప్రకృతిపై ప్రేమను పెంచే సంక్రాంతి నేపథ్యాన్ని పిల్లలు అర్థం చేసుకుని, ఆచరించడానికి బాటలు వేయాలి.

ఇలా ప్రాంతానికో తీరుగా నిర్వహించినా ఆత్మీయ అనుబంధాలకు, ఆరోగ్య సంరక్షణ, ప్రకృతిపై ప్రేమను పెంచే సంక్రాంతి నేపథ్యాన్ని పిల్లలు అర్థం చేసుకుని, ఆచరించడానికి బాటలు వేయాలి.




# రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా ఎన్నిక

ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన 4 వార్డు ప్రజలు



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 13** తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా నియమితులైన నకిరేకల్ పట్టణ 4వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి గాజుల సుకన్య శ్రీనివాస్ ని, వారి నివాసం లో 4వ వార్డు ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కుక్కడపు శ్రీనివాస్, గంధం సుధాకర్, బచ్చుపల్లి వెంకటేశ్వర రావు, కొండ శ్రీనివాస్, పొడిచేటి శంకర్, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, బడేటి రవి, కొంగల లింగయ్య, కుంచం సైదులు, వెంకన్న, వీరేశం, శేఖర్ రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త



క్రీడా పోటీలు ,యువతలో, మహిళల్లో మానసిక ,శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం నాడు చిట్యాల మండల కేంద్రంలో బొడ్రాయి బజార్, సిపిఎం కార్యాలయం వద్ద డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ , మహిళా ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, సిపిఎం పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి ,జిట్ట స్వామి, రుద్రారపు పార్వతమ్మ, మేడి సుగుణమ్మ, కడకంచి అండాలు, ఐతరాజు యాదయ్య, వడ్డగాని మహేష్ ,జిట్టరమేష్ ,జి. సురేష్ ,దినేష్, జ్యోతి, రమాదేవి, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గోపగోని యాదయ్య రూ.18 వేలు, నూతి వెంకన్న రూ.24వేలు విలువగల చెక్కులు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైనాయి. ఈ చెక్కులను ఆయన లబ్ధిదారులకు సోమవారం అందజేసి మాట్లాడారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం చేయించు కోలేని వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగ పడు తుందన్నారు.ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధిని సద్వినియోగ పరుచు కోవాలని సూచించారు. పార్టీలకతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి నాయకులు నూతి వెంకన్న, ఏర్పుల నరసింహ, కురు యాదయ్య, ఈరటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లవెల్లంలలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని వృద్ధులకు సోమవారం ఆగ్రామ మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి బారి నుండి వృద్ధులకు రక్షణ కల్పించేందుకు ఈ సేవా కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో సేవాగుణం అవసరమని అన్నారు. తల్లిదండ్రుల్లాంటి వృద్ధులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. దుప్పట్లు అందుకున్న వృద్ధులు మా రవీందర్ సల్లగుండాలి అని ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు వడ్డేపల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు, నాయకులు ఏరుకొండ నరసింహ, గట్టోజు గిరి, పామనగుండ్ల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.



# పోలా రామేశ్వరమ్మ మృతి బాధాకరం

..కంకణాల వెంకట్‌రెడ్డి



**చింతపల్లి,జనవరి13,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం మాల్ పట్టణ కేంద్రానికి చెందిన పోల అశోక్ మాతృమూర్తి పోలా రామేశ్వరమ్మ అకాల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు.గొడుకొండ్ల గ్రామంలో ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి రామేశ్వరమ్మ పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పూల యాదయ్య,బాదేపల్లి నిరంజన్,చాట మల్లేష్,తదితరులు ఉన్నారు.

# అమ్మాయమ్మ మృతదేహానికి సీపీఎం నాయకులు నివాళి



**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన పెందోట అమ్మాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య ఆగ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి అమ్మాయమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అమ్మాయమ్మ మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, వడ్డేపల్లి ఎల్లయ్య, కల్లూరి లక్ష్మయ్య, ఐతరాజు అంజయ్య, పోలోజు ఈశ్వరచారి, చిర్రబోయిన వెంకన్న తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 13

జిల్లాలో ప్రజలందరికి ప్రశాంతతను, ఆనందాన్ని మరియు విజయాన్ని అందించాలని కోరుకుంటూ నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ తరుపున జిల్లా ఎస్పి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి సంతోషంతో ఉత్సవాలు జరుపుకోవాలి అని కోరారు. ఎవరు కూడా ఇతరులకు హాని కలిగించకుండా ఉత్సవాలు నిర్వహించు కోవాలని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని,దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే వారు ప్రమాదాల చోటు చేసుకోకుండా జాగ్రత్తగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఎవరు కూడా రహదారుల వెంట వాహనాలు నిలపరాదని తెలిపారు. అలాగే సంక్రాంతి ముగ్గులు వేసే సమయంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి, అపరిచితులు అడ్రస్ అడుగుతూ, మాట కలుపుతూ మెడలో నుండి ఆభరణాలు దొంగలించే అవకాశం ఉన్నది కావున




మహిళలు, యువతులు జాగ్రత్తగా ఉండాలి అని కోరారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అని కోరారు. దూరప్రాంతాలకు వెళ్ళేవారు ఇంటికి భద్రంగా తాళం వేయాలి, పొరుగు వారికి, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, విలువైన వస్తువులు ఆభరణాలు నగదు భద్రపరచుకోవాలి అని కోరారు. సీసీటీవీ కెమెరాలు ఉంటే మొబైల్ కు అనుసంధానం చేసుకోవాలని కోరారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## ...ఎస్ఐ యాదయ్య

**చింతపల్లి,జనవరి13,ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించాలని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చింతపల్లి ఎస్ఐ యాదయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని గడియగౌరారం గ్రామంలో సోమవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా మాజీ ఎంపిటిసి గుణమోని కృష్ణయ్య ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ యాదయ్య హాజరై టోర్నమెంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించా లన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని అన్నారు.చెడువ్యసనాయలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల కోశాధికారి గుణమోని కొండల్



యాదవ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు తంగేళ్ల శివకృష్ణ, మాజీ ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి యాదయ్య, నడింపల్లి శ్రీహరి, నడింపల్లి శ్రీనివాస్, కంబాలపల్లి రాజు, సతీష్‌యాదవ్., ఐలేష్‌యాదవ్, ఆద, జగదీష్, అఖిల్, కంబాలపల్లి నరేష్, ప్రవీణ్, విష్ణు, మహేందర్, ముత్తు, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్,జనవరి 13, ప్రభాతవార్త





యువత క్రీడల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, సోమవారం కట్టంగూర్ మండలంలోని మునుకుంట్ల, పందెనపల్లి గ్రామాల్లో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ క్రీడాల ద్వారా యువతలో మానసిక ప్రశాంతతతో పాటు శారీరక, మానసిక ప్రశాంతత చేకూరు తుందన్నారు. యువత మంచి క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం పందెనపల్లి గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి బోనాల పండుగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పీసీసీ డెలిగేట్, మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపెల్లి వెంకటమ్మ సాగర్, మాజీ సర్పంచులు గడుసు శంకర్ రెడ్డి, అయితగోని నారాయణ, గద్దపాటి దానయ్య, గద్దపాటి సీతమ్మ రాములు, బాలంజనేయ స్వామి గుడి ఛైర్మెన్ కుంభం విజయ్ కుమార్ రెడ్డి, పందెనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గద్దపాటి వెంకన్న, కుంభం అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

# మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి


**అనంతగిరి జనవరి 13 ప్రభాత వార్త :** అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గరిడేపల్లి మురళి మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకు రావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్దంగా జరుపుకోవడంతో పాటు, స్వీయ భద్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆయన ఆకాంక్షించారు.



# ఉజ్జిని వాసుదేవరావు మృతి బాధాకరం

## ...కంకణాల వెంకట్‌రెడ్డి

చింతపల్లి,జనవరి13,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని వాసుదేవరావు మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఘడియగౌరారం గ్రామంలో వాసుదేవరావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, పూల యాదయ్యయ, బాదేపల్లి నీరంజన్, జక్కుల వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

నల్లగొండ వార్త

# రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 13** రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్దలతో, కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. మన దగ్గర ఉన్నదాన్ని నలుగురితో పంచుకోవడమే అసలైన సంక్రాంతి పండగ పరమార్ధమని గుర్తు చేసిన మంత్రి. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమం, సుపరిపాలన ప్రగతిపథంలో ముందుకు సాగుతున్న తరుణంలో.. ప్రజలంతా స్వేచ్ఛా సౌభాగ్యాలతో సంబురంగా సంక్రాంతిని జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ తెలంగాణ బిడ్డల జీవితాల్లో కొత్త వెలుగులను ప్రసాదించాలని ఆకాంక్షించిన మంత్రి ప్రజాస్వామ్యబద్ధంగా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వానికి దేవుడి ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# నేత్రపర్వంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం

కట్టంగూర్, జనవరి 13, ప్రభాత వార్త



పవిత్ర ధనుర్మాస మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిగింది. లోక కళ్యాణార్థం గత ఐదేళ్లగా ఆలయంలో అమ్మవారి కల్యాణోత్సవాన్ని వైభవపేతంగా నిర్వహిసు న్నారు. కళ్యాణోత్సవం పురస్కరించుకొని ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తొ లు త పుణ్య వాచనంతో పూజలు ప్రారంభించి ఆ తరువాత స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకాలు చేసిఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు.. సాయంత్రం గోదూలి వేళ గోదా రంగనాయక స్వామిక వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ పూజారి శ్రీరాముడు శ్రీనివాసు శర్మ, వారు తనయుడు పంచాంగ కర్త అశ్విన్ కార్తీక్ శర్మనా ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు. వేద మంత్రం చరణ మధ్య నిర్వహించిన కళ్యాణ క్రతువులో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం పై రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, పడవేరు ఉపేందర్ ఉ నీషా దంపతులతోపాటుబండారు యాదయ్య, అరుణ్ కుమార్, క డవేరు మల్లికార్జున్, కోమటి భాస్కర్, మీలా వేణు మాధవ్, రాపోలు వెంకన్న, గుండు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నారాయణరెడ్డి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త

అక్కెనపల్లి గ్రామానికి చెందిన శ్యామల నారాయణరెడ్డి అకాల మరణం చెందడం పట్ల బిఆర్ఎస్ నాయకులు మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య సంతాపం తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు మృతిని పార్థివ దేహాన్ని పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# కన్నుల పండువగా గోదా రంగనాయకుల దివ్య కళ్యాణ మహోత్సవం

## శ్రీ కోదండ రామాలయంలో ఆధ్యాత్మిక శోభ

*నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణము మండలంలోని దేవాలయాల్లో సోమవారం శ్రీ గోదా రంగనాయకుల దివ్యకళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో వేద పండితులుమొలుగుశ్రీనివాసచార్యులు, ఉపేంద్ర శర్మ, వెంకటరమణ శర్మల ఆధ్వర్యంలో శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణాన్ని వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్దంగా అంగరంగ వైభవంగా అశేష భక్తజన సందోహం లో జరిపారు, గణపతి పూజ, కంకణ పూజ, సంప్రోక్షణలు జరిపి గోదా రంగనాయకుల చరిత్రను భక్తులకు వివరించి మేళతాళాలతో జిలకర బెల్లం, మంగళ సూత్రాలను భక్తుల చూపించి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు, కళ్యాణాన్ని తిలకించడానికి అత్యధిక సంఖ్యలో భక్తులు రావడంతో కళ్యాణ మండపం ఆలయ మండపం ఆలయ పరిసర ప్రాంతం మొత్తం భక్తుల తో కిటకిటలాడింది, ఆలయ కమిటీ భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు,



స్థానిక శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాస శాస్త్రి, పెంచికల్ దిన్న గ్రామంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆలయ పూజారి హరి సురేష్ కుమార్, దర్శించర్ల లోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఆలయ పూజారి అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో గోదార రంగనాయకుల కళ్యాణాన్ని నిర్వహించారు, ఆలయాలని భక్తులతో కిక్కిరిసిపోగా ఆయా ఆలయ కమిటీలు భక్తుల సౌకర్యాలను ప్రవేశించారు

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు చిహ్నం

## ..మట్టిపల్లి సైదులు

*మోతె,జనవరి13,ప్రభాతవార్త:*



తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి ముగ్గులు చిహ్నమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు.సోమవారం మోతె మండలం సిరికొండ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులను అందజేసి ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి,కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం మహిళ కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం,నాయకులు నందిగామ కృష్ణారెడ్డి,నందిగామ రామిరెడ్డి,బాబు, బొడుపుల పుల్లయ్య,మహిళా సంఘం నాయకురాలు మట్టిపెల్లి నీలిమ,కటారి పార్వతమ్మ,సిపిఎం పార్టీ గ్రామశాఖ నాయకులు జంపాల ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో ఘనంగా గోదా కళ్యాణం

## ఆనందోత్సాహాలతో పాల్గొన్న భక్తులు

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*

కళ్యాణోత్సవాలలో గోదా రంగనాధుల కళ్యాణం ప్రత్యేకమైనది.మరే ఇతర దేవతా అవతారాలలోనైనా అమ్మవార్లు అయ్యవార్లని కదిలే రూపాలలోనే వివాహం చేసుకున్నారు అది పద్మావతి వెంటేశ్వరులైనా, సీతారాములైనా.కానీ గోదా దేవి మాత్రం మానసిక కన్యగా ఉండి తన సంకల్ప వ్రతంతో విగ్రహ రూపుడైన శ్రీ రంగనాధుని తన ప్రేమకు బందీని చేసింది.మకర సంక్రాంతి ముందు రోజే పెళ్ళి కూతురిగా శ్రీరంగంలోని రంగనాధ మందిరంలోనికి ప్రవేశించి అందరూ చూస్తుండగానే స్వామిలో ఐక్యమై, స్వామి సన్నిధిలో సకల భోగాలను పొందింది.అందుకే భక్షగి రోజున అన్ని విష్ణుఆలయాలో గోదారంగనాధుల కళ్యాణోత్సం నిర్వహిస్తారు.ఈ సంప్రదాయానికి అనుగుణంగానే సోమవారం భోగి పండుగరోజును పురస్కరించుకుని



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదా కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని ఘనంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.భక్తులు ఆనందపరావశ్యాలతో కళ్యాణోత్సవాన్ని వక్షించి తరించారు.గత నెల రోజులుగా ప్రతి రోజు తెల్లవారుఝామున ధనుర్మాసోత్సవాలలో భాగంగా గోదాదేవి ని పూజిస్తూ పాశురాల పఠనం, ప్రదక్షిణలు నిర్వహించారు.కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి పాటలు, భజనుల, సహస్రనామాలను పఠించి స్వామి అమ్మవార్లను స్థుతించారు.అర్చకులు వేదమంత్రోచ్చరణల మధ్య ఎంతో వైభవంగా ఉత్సవాన్ని ఆద్యంతం భక్తి భావం ఉట్టిపడేలా సాగించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వినియోగం, అన్నప్రసాదం లను దాతల సహకారంతో కమిటి సభ్యులు ఏర్పాటు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను సేవించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.గోదా కళ్యాణంలో పాల్గొంటే తమ కోరికలు నెరవేరతాయనే నమ్మకంతో కళ్యాణ మహోత ్సవంలో దంపతులు , యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నిత్యం దాతల సహకారంతో అభివృద్ధి కమిట సభ్యులు చేస్తున్న కార్యక్రమాలను చూసి ఎంతో సంతోషించిన భక్తులు స్వయంగా ఆలయ అభివృద్ధికి తమ సహాయ సహకారాలను అందించడానికి ముందుకు వచ్చారు.హైద్రాబాదుకు చెందిన మునుకుట్ల ఫణి కుమార్ గాయత్రి దేవి దంపతులు, వారి కుమార్తె సాయి మైథిలి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా స్వచ్ఛందంగా రూ.10,116/- అందించారు.వారి దాతృత్వానికి కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పండుగశోభను సంతరించుకున్న పల్లెలు

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*

రెండు తెలుగు రాష్టాలలో కూడా ఎంతో ఘనంగా జరుపుకునే అతిపెద్ద రైతుల పండుగ సంక్రాంతి.కాగా జనవరి నెల మొత్తం కూడా పండుగ నెలగా భావించి పల్లెల్లో ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం అనాది నుండి వస్తున్న ఆచారాలే.గ్రామంలో గత కొద్ది రోజులుగా గంగిరెద్దు విన్యాసాలు ప్రారంభమయ్యాయి.ఒకే రోజు అందరి దగ్గరికి వెళ్ళలేరు గనుక రోజు ఒక్కో వీధికి వెళుతూ గంగిరెద్దు విన్యాసాలను ప్రదర్శిస్తున్నారు వాటి నిర్వాహకులు.సోమవారం భోగి పండుగను పురస్కరించుకుని స్థానిక మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఇంటిముందు గంగిరెద్దు విన్యాసాలు ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించారు.డప్పు ఇటువంటి కళలను అంతరించకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆయన అన్నారు.విన్యాసాలు చేసిన గంగిరెడ్లకు నూతన వస్త్రాలను, పండ్లను,బియ్యం అందించి వారిని సన్మానించారు.వాటి విన్యాసాలను తిలకించి అందరు సంబరపడిపోయారు.

# మట్టపల్లిలో ఘనంగా శ్రీ గోదాదేవి కల్యాణం

*మఠంపల్లి జనవరి13 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం అర్చకులు శ్రీ గోదాదేవి కళ్యాణాన్ని శాస్రోక్తంగా నిర్వహించారు ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గత నెల రోజులుగా శ్రీ గోదా దేవి అమ్మవారికి తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు దీనిలో భాగంగా ఆలయంలో వేదమంత్రాలతో శాస్రోక్తంగా గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు కళ్యాణం తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని కళ్యాణాన్ని తిలకించి తరించారు ఈ కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కన్నులపండువగా కళ్యాణోత్సవం

**భక్తులకు అన్నప్రసాదాన్ని అందించిన అన్నదాతలు**

నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్తమండలంలోని షాపల్లి శ్రీ కమలాద్రి లక్ష్మి నరసింహ్మాస్వామి దేవాలయంలో సోమవారం కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి అశేషంగా విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వినియోగానికి గ్రామానికి చెందిన దాతలు శిలిగిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉడతల చిన్న వెంకన్న, కన్నెబోయిన స్వామి, పిల్లి జానీ, ముక్కామల నరసింహయ్య, ఉడుతల రోశయ్య, గోగు నర్సి రెడ్డి, పజ్జూరి వెంకట్ రెడ్డి, కర్నాటి నరసింహులు తమ దాతృత్వాన్ని అందించారు.వీరికి స్వామి వారి కృపారటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మ నృసింహుని కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*



మండలంలోని షాపల్లి గ్రామంలో స్వయంభువుగా భక్తుల కొంగుబంగారంగా కొలువై ఉన్న శ్రీ కమలాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవం ఆత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు.నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుము ందు అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీస్సులు అందించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణ ఘట్టాలను భక్తులు వీక్షించి తరించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు , మాజి సర్పంచ్ స్వామి గౌడ్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మ్మెల్యే బిఎల్అర్ స్ఫూర్తితో స్వాములకు అన్నదాన కార్యక్రమం

*మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త*

సామాజికవేత్తగా, మిర్యాలడ పట్టణ పరిసర ప్రాంతాల్లో సామాజిక సేవే లక్ష్యంగా పనిచేసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)స్ఫూర్తితో సామాజిక స్ఫృహతో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్థానిక పులిమేడు అశ్రమం ప్రధాన గురుస్వామి, కౌన్సిలర్ దేశిడిశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం అశ్రమం అధ్వర్యంలో వెయ్యిమంది మాలాధారణ అయ్యప్ప స్వాములకు ఇరుముడితో అయ్యప్ప దర్శనానికివెళ్తున్న వారికి అశ్రమం అధ్వర్యంలో అల్పాహారం, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంధ.ర్భంగా అయన మాట్లాడుతూ గత మూడు దశాబ్ధాలకు శబరియాత్ర చేస్తున్న తాము గత పదేళ్లకాలంగా అయ్యప్ప దర్శనానికి వెళ్తున్న మాలాధారణ



స్వాములకుఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి, గొట్టిముక్కల లక్ష్మణ్‌గురుస్వామి,దేశిడి కిషోర్‌రెడ్డి, రంగారావు, డప్పు శ్రీనివాస్, కుప్పాల శ్రీనివాస్, మందడి రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రామారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ఉద్యోగుల అత్మీయ సమ్మేళనం

*మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం లావుడితండాకు చెందిన పలువురు ప్రభుత్వ ఉద్యోగుల అత్మీయ సమ్మేళనం సోమవారంశ్రీనివాస్‌నగర్‌లోని కేఎస్ఎఫంక్షన్‌హాల్‌లో జరిగింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలుచేస్తున్న 105 కుటుంబాల సభ్యులు ఒకే వేదిక చేరుకున్నారు. గ్రామంలోని పాఠశాల అభివృద్ధికి చేయూత ఇవ్వడంతో పాటుఅర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అర్థిక సాయం చేయడం, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించి అభివృద్దిదిశగా పయనిద్దాం అని ప్రకటించారు. అత్మీయ సమ్మేళనంలో లావుడి తండా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జగన్, కోట వరలక్ష్మి, డాక్టర్ బాలాజీ, ఎల్ఐసి చందు, ఎఎస్ఐ విజయకాంత్, డాక్టర్లు లింగారాజ్‌చౌహాన్, గోవింద్, సైదానాయక్, నాగేందర్‌బాబు,రాజాతో పాటు భగవాన్‌నాయక్, భూపతి, శ్రీను, లావూడి శ్రీహరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భోగి వేడుకలు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు ఆయా గ్రామాలలో భోగి మంటలు వేసుకొని చెడును ధ్వంసం చేసి మంచి జరిగేలా ప్రజలందరూ సుఖశాంతులు, భోగభాగ్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. మండల కేంద్రంలోని విద్యానగర్ లో జరిగిన కార్యక్రమంలో మహిళలందరూ ఉత్సాహంగా వేకువజామున నే భోగిమంటలతో సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. పంటలు చేతికి వచ్చిన తరుణంలో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనడంతో ఆధ్యాంతం ఆహ్లాదం నెలకొంది.

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన, సిపిఎం నాయకురాలు పాదూరి గోవర్ధన

*మాడుగులపల్లి, జనవరి 13 ప్రభాత వార్త*



.గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సాహించాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన అన్నారు.సోమవారం డీవైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆగామోత్కూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను క్రీడాకారులను యువతను అన్ని విధాలా ప్రోత్సాహించాలని అన్నారు.వారికి అవసరమైన కిట్లు, క్రీడలకు సంబంధించి గ్రౌండ్ లు తయారు చేసి ఇవ్వాలన్నారు.ప్రతి సందర్భంగా సంక్రాంతి సందర్భంగా క్రీడలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సాహిస్తున్న డీవైఎఫ్ఐ సంఘాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్,డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,జిల్లా నాయకులు ఎలిజాల రమేష్,మండల నాయకులు బంటు రాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పుట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పాత సహకార భవనాన్ని కూల్చొద్దు.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న ప్రస్తుత సహకార భవనం, గోదామును కూల్చవద్దని సోమవారం ఫాక్స్ మాజీ చైర్మన్ అనుముల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో సహకార భవనంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత భవనము, గోదాము పూర్తిగా పదిలంగా ఉందని, ఇలాంటి మరమ్మతులు లేనప్పటికీ వాటిని కూల్చి ఆ స్థానంలో నూతన భవనాలని నిర్మించాలని పాలకమండలి తీర్మానాలు వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పాలకమండలి అనాలోచి త చర్య వల్ల సహకార సంఘం నిధులు వృధా కావడంతోపాటు, రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. పాత భవనం గోదాము కూల్చివేత నిర్ణయాన్ని పునరాలోచించుకో చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ అనంత రెడ్డి, మార్తి భారత్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి పి. బి. శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామాంజి రెడ్డి తదితరులున్నారు.

# సత్తిరెడ్డి మృతి పట్ల పలువురి సంతాపం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్న కొడుదుల( నల్లాల) సత్తిరెడ్డి మృతి పట్ల సోమవారం మృతదేహాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను, నెక్కంటి వేణుగోపాలరావు( కృష్ణ), అనుముల అనంతరెడ్డి, ఆలంపల్లి జానయ్య, నర్సిరెడ్డి, పి.బి శ్రీనివాస్, పి బి. రవి లతోపాటు పలువురు మృతదేహంపై పూలమాల విషయం నివాళులర్పించారు. దహన సంస్కారాలకు ఆర్థిక సాయం... గ్రామపంచాయతీ కార్మికుడు సత్తిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన దహన సంస్కారాల నిమిత్తం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తో కలిసి పంచాయతీ కార్యదర్శి కోడిరెక్క రాజేందర్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా మృతుని కుటుంబానికి అందవలసిన ప్రయోజనాలను అందే ల కృషి చేస్తామన్నారు. వారి వెంట బిల్ కలెక్టర్ వ స్కుల రాజు సిబ్బంది తదితరులున్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు: ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి

*మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సతీమణి బత్తుల మాధవి చేతులమీదుగా బహుమతులనుఅందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించినప్పుడే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయ ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గాయం రజితఉపేందర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి అప్పనబోయిన వెంకటమ్మ, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులునక్కా అశాలు, అప్పనబోయిన వెంకటయ్య, కారంపూడి రవి, పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

*:మాడుగులపల్లి, జనవరి 13 ప్రభాతవార్త.*

గ్రామపంచాయతీ కార్మికునికి ప్రభుత్వం 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. రొండి శ్రీనివాస్ మాడుగుల పల్లి మండలం ఆగమోత్కూరు గ్రామంలో నిన్న గ్రామపంచాయతీ విధి నిర్వహణలో ట్రాక్టరు పల్టీ కొట్టి మరణించిన, కార్మికునికి ప్రభుత్వం నుండి పది లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు ప్రభుత్వం వేతనాలు పెంచాలని వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని ఎన్నో ప్రభుత్వాలకు ఎంతోమంది పాలకులకు విన్నవించుకోవడం జరిగింది కానీ ఏ ప్రభుత్వమైనా నామ మాత్రంగా 1000 ,2000 రూపాయల వేతనం పెంచి వారి తోటి 24 గంటల వెట్టి చాకిరి చేయించుకుంటున్న పరిస్థితి ఉన్నది ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాలు చేసినప్పటికీ కూడా వారికి న్యాయం చేయలేని పరిస్థితుల్లో పాలకులు ఉన్నారు, మాడుగులపల్లి మండలం ఏర్పడిన నాటి నుండి ఈ రోజు వరకు ఈ ప్రమాదాల ద్వారా ఇద్దరు కార్మికులు మరణించడం జరిగినది. మరణించిన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవటానికి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు లేనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి ఈ ప్రభుత్వం నిన్న చనిపోయిన ఆగా మోత్కూర్ గ్రామపంచాయతీకి సంబంధించిన కార్మికునికి 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. అలాగే వారి కుటుంబంలో అతని భార్యకి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఆ కార్మికుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ కార్మికునికి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది .కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొండేటి నరసయ్య, యాదమ్మ మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన కార్మికులు కొలగొట్ల రాజశేఖర్ రెడ్డి జానయ్య, నాగరాజు లక్ష్మీనరసయ్య, లక్ష్మి దాసు ఆదాము మురళి తదితరులు కార్మికుల అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# శ్రీరామమందిరంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీరామమందిరంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్య క్రమాల్లో భాగంగా శ్రీగోదాదేవి రంగనాథస్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గణపతిపూజ, పుణ్యాహవచనం, ఎదుర్కోళ్ల మహోత్సవం , స్వామివారికి, అమ్మవారికి వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ, యజ్ఞోపవేతధారణ,కంకణ ధారణ, పట్టు వస్త్రాల సమర్పణ, జిలకరబెల్లం, మాంగల్యధారణ, కన్యాదానం, తలంబ్రాలు, మంగళ హారతులు, పల్లకీ సేవలు, మహా అన్నప్రసాదవితరణ, భజన కోలాటములతో ఊరేగింపు కార్య క్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నాగెళ్ల శంభిరెడ్డి,సంధ్య,నట్టా కొండారెడ్డి రామలక్ష్మి,కొంకపాక



రాధాకృష్ణమూర్తి శర్మ, సీతామహాలక్ష్మి, హరిగోపాల్, యాత వాకిళ్ల భానుకిరణ్‌శర్మ, రాఘవశర్మ, చం ద్రశేఖర్,కర్నాటి చంద్రశేఖర్‌రెడ్డి,ఇరిగెల జగన్మోహన్‌రెడ్డి,శ్రీధరరెడ్డి,నరాలశెట్టి పుల్లేశ్వరమ్మ తోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఘనంగా గోదా రంగనాయక స్వామి కళ్యాణం

హుజూర్ నగర్ టౌన్, జనవరి 13, ప్రభాత వార్త :

హుజూర్ నగర్ పట్టణంలోని అతి ప్రాచీన శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రముఖ ధనుర్మాసం సందర్భంగా సోమవారం ఆలయంలోని కళ్యాణ మండపంలో గోదా రంగనాయక స్వామివార్ల కళ్యాణం అశేష భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెల రోజులపాటు ధనుర్మాస వేడుకలకు ప్రసన్నమైన రంగనాయకులు గోదాదేవిని పరిణయమాడే సందర్భాన్ని శాస్రోక్తంగా కన్నుల పండుగ నిర్వహించారు. పట్టణానికి చెందిన పదిమంది పుణ్య దంపతులు పీటలపై కూర్చొని స్వామివారి కళ్యాణ తంతును నిర్వహించారు. అలాగే విష్ణు సహస్రనామార్చన, గోదాష్టోత్తరము, రామానుజ ష్టోత్తరము, తిరుప్పావై సేవా కాలం, మంగళ శాసనములు, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నీ రా జన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాల వినియోగం జరిపారు. దేవాలయంలో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు



జగన్నాథచార్యులు, కౌన్సిలర్ గుండా ఫణికుమారి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కోటా సూర్యప్రకాష్ రావు, చిట్యాల అమర్నాథరెడ్డి, కంచర్ల అరవింద్ రెడ్డి, కెవిఎన్ మూర్తి, గుండా రమేష్, పొనుగుపాటి అశోక్, వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సైదులు గౌడ్, వంకాయల నరసింహారావు, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, నరసింహాచార్యులు , భాస్కరాచార్యులు, పశ్య పిచ్చమ్మ, గ్రరె భారతమ్మ, వెన్న పద్మ, అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త

స్వామి వివేకానంద జయంతి, సంక్రాంతి పండుగల సందర్భంగా సోమవారం పాత నేరేడుచర్ల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది, రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ప్రారంభించగా 54 మంది రక్తదాతలు తలసేమియాతో బాధపడే చిన్న పిల్లలకు రక్తదానం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు, రక్తదాన శిబిరంలో క్యాంప్ ఆర్గనైజర్ దేవిరెడ్డి నాగిరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి , కొణతం చిన్న వెంకటరెడ్డి సంకలమద్ది సత్యనారాయణరెడ్డి , కొ ణతం నాగిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు , కొదమగుండ్ల సరిత , తాళ్ల నరేందర్ రెడ్డి , చిలక రాజు శ్రీనివాస్ , సరికొప్పుల నాగేశ్వరరావు



, వాస కరుణాకర్ ,పల్లయ్య , హుస్సేన్ , రవీందర్ రెడ్డి , క్యాంపు ఆర్గనైజింగ్ టీం ఎడవల్లి సైదిరెడ్డి , కొణతం కిరణ్ రెడ్డి, చిలకరాజు రాము, డీకొండ కార్తీక్, పొలిశెట్టి గోపి, ఎం.అనిల్, కడియం సతీష్ , వెన్నం సురేష్ జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారా సాయి సభ్యులు శివ, రమేష్, కొణతం కిరణ్, సిరికొండ నాగరాజు, కుసుమ సాకేత్ రెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలందరూ సంతోషంగా జీవించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట )



కోదాడ నియోజకవర్గ ప్రజలందరు సుఖ, సంతోషంగా జీవించాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిఅన్నారు. కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను సోమవారం తెలి పారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, చేపట్టిన పనులన్నీ విజయవంతమై, అనుకున్న పనులన్ని నెరవేరి ప్రజలందరికీ మంచి జరగాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి చేపట్టే పనులకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎస్ ఐ వీరన్న

మద్దిరాల /జనవరి 13: ప్రభాతవార్త:



మండల కేంద్రంలో సోమవారం నాడు సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా క్రికెట్ పోటీలను ఎస్ ఐ వీరన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు యువకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రికెట్ క్రీడాకారులు క్రికెట్ ఆడే సమయంలో సమన్వయంతో ఆడాలని మేనేజ్మెంట్ సభ్యులు క్రీడాకారులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లమాస ఉపేందర్,మల్లారపు కాశయ్య, దండేపల్లి నరేష్,సుల్తాన్ నరేష్, దండేపల్లి ఉమేష్,నెల్లుట్ల నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లిలో ఘనంగా గోధాదేవి కల్యాణం

గరిడేపల్లి, జనవరి 13, ప్రభతవార్త

మండల కేంద్రమైన గరిడేపల్లిలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోధ రంగనాథ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సంద ర్భంగా నెలరోజులుగా స్థానిక మహిళా భక్తులు ప్రతిరోజు గోదాదేవి అమ్మవారి కి కుంకుమార్చన తో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెలం ోజులపా టు నిర్వహించిన పూజలు అనంతరం భోగి పండగ రోజు శ్రీ గోధ రంగనాథ స్వామి కళ్యాణాన్ని మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని బదిరీ శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రాజన్న ఆచార్యులు నిర్వహించారు.



## హుజూర్ నగర్ వార్త

# శ్రీస్వయంభు సన్నిధిన వైభవంగా ఆరుద్ర దర్శన మహోత్సవం

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం స్వామివారి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం, సోమవారం సందర్భంగా, ధనుర్మాసం సందర్భంగా మహా శివరాత్రితో సమానమైన ధనుర్మాస ఆరుద్ర సోమవారం సందర్భంగా ఆరుద్ర దర్శన మహోత్సవ కార్యక్రమాలు, బిళ్వఅర్చనలు, మహాన్యాసపూర్వక ఏకాధశ రుద్రాభిషేకములు, అనేక ఆరుద్ర పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ సిద్ధంగా భోగి

నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పండగలో భాగంగా మొదటి రోజు సోమవారం భోగి పండుగను నేరేడుచర్ల పట్టణము మండలంలో అత్యంత సాంప్రదాయ సిద్ధంగా జరుపుకున్నారు, చిన్నపిల్లలు యువతి యువకులు, మహిళలు పురుషులు వేకువజామునే లేచి వీధి వీధినా భోగి మంటలు వేశారు, భోగిమంటల తో తెల్లవారుజామున వీధులన్నీ కోలాహాలంగా భోగిమంటలతో కనిపించాయి, మహిళలు గృహాల ముందు భోగి పండుగకు స్వాగతం చెబుతూ సాంప్రదాయ సిద్ధమైన ముగ్గులను రంగులతో వేశారు, ఆయా గృహాల ముందు మహిళలు రంగురంగుల రంగవల్లులు వేయడంతో వీధులన్నీ ముగ్గులతో నిండిపోయాయి, గృహాలలో పులగంతో కూడిన అన్న ప్రసాదం వండుకొని ఆడపడుచులు కొత్త అల్లుళ్లు బంధువులు రావడంతో గృహాలన్నీ సందడిగా కనిపించాయి, పూజా సామాగ్రి దుకాణాలు, కిరాణా దుకాణాలు జన సందోహంతో నిండి ఉండడంతో సంక్రాంతి శోభ సంతరించుకుంది

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

నేరేడుచర్ల జనవరి 13 ప్రభాతవార్త



ప్రస్తుత చలికాలంలో నిరుపేదలకు చలి నుండి రక్షణ కల్పించడం కోసం నేరేడుచర్ల లో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్బు వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భంగా మాజీ గవర్నర్ బాలయ్య విరాళంగా అందజేసిన దుప్పట్లను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మల్టీ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ అధ్యక్షులు రామస్వామి చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, కందిబండ శ్రీనివాసరావు, నీలా శ్రీను, బోనగిరి అంజయ్య , రాచకొండ శ్రీనివాసరావు,పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శీను, చిత్రం విశ్వనాథ్, లక్ష్మారెడ్డి, మూలగుండ్ల. వెంకట్ రెడ్డి, పాశం లుకాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములకు సన్మానం

*రాజాపేట, జనవరి 13 ప్రభాతవార్త*



రాజాపేట మండల కేంద్రంలోని అతి పురాతన మహిమాన్విత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం మఠం వంశపారంపర్య అర్చక స్వాములు మఠంల సత్యనారాయణ దాస్ మహంత్, మఠంల రామేశ్వర్ దాస్ మహంత్ లను చేనేత శాలువలతో సత్కరించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం గుండా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నానంతరం భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి పల్లకి సేవతో ఆలయానికి వెళ్లిన భక్తులు వంశపారం పర్య అర్చక స్వాములను సత్కరించి ఆశీర్వాదం పొందారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ సర్పంచ్

*తుర్కపల్లి, జనవరి 13 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన ఎరుకల పెంటమ్మ మరణించడంతో వారి కుటుంబానికి గ్రామ మాజీ సర్పంచ్ పోగుల ఆంజనేయులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో వెంకటేశం ఎరుకల ఇస్తారి, ఎరుకల కళమ్మ ,ఎరుకల రాజు ,నర్సింలు, బాలరాజు, తూము సత్యం, పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ గోదా లక్ష్మి నాయక స్వామి కళ్యాణ మహోత్సవం

*ఆలేరు జనవరి 13 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో నెలకొన్న ప్రపంచంలోనే రెండవ దేవస్థానం అయినటువంటి శ్రీ గోదా లక్ష్మీ రంగ నాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గోదా లక్ష్మీ రంగనాయక దేవస్థాన ట్రస్ట్ మెంబర్ మల్లెల శ్రీకాంత్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలగల చందర్ ,జోడపట్ల సిద్దులు, తోట మనోజ్, పాశికంటి కృష్ణ, జల్లి శ్రీకాంత్, కొడిమల హెలేందర్, పూప్పల నవీన్ ,,కొత్తపల్లి రోహిత్, చిమ్మి మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భోగి వేడుకలు.

*.....ఆలేరు జనవరి 13 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపాలిటీ 6 వ వార్డు బహదూర్ పేట లో సోమవారం భోగి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉదయం 4 గంటలకు లేచి ఇంటిముందు కల్లాపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసే హ్యాపీ భోగి అని నామకరణ తో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వట్టిపల్లి పుష కుళ్ళ బుచ్చమ్మ, పల్లె మమతా, కుళ్ళ మంగమ్మ, దీప్తి,పల్లె యాదాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వేల గొంతుల సభకు తరలి రావాలని రాజపేటలో ఎమ్మార్పీఎస్ ప్రదర్శన

*రాజాపేట, జనవరి 13 ప్రభాతవార్త.*



జనవరి 27 న జిల్లా కేంద్రం లో జరిగే జిల్లా స్థాయి డప్పు ప్రదర్శన ను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం రాజపేటలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఎం ఆర్ పీ యస్ నేతలు నల్ల చంద్ర స్వామి మాదిగ, మంద శంకర్ మాదిగ లు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ను తెలంగాణ రాష్ట్రంలో తక్షణ మే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శన విజయవంతం చేయాలన్నారు. రాజాపేట మండల కేంద్రం లో ఎమ్మార్పిఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో డప్పు ప్రదర్శన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులు గా ఎమ్మార్పియస్ నేతలు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాది గజాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందని మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమించి పోరాటం చేస్తే ఆగస్ట్ 01న సుప్రీం కోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పునిస్తే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా తాత్సరం చేస్తున్నందుకు నిరసనగా ఫిబ్రవరి 07న మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతు లమండే మాదిగల గుండె చప్పుడు మహా సాంస్కృతిక ప్రదర్శనకు ప్రతి మాదిగ ఇంటికి తాళం పెట్టి ఇంటిలో అందరు సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్ చేరుకొని మాదిగల శక్తిని ఈ ప్రపంచానికి చూపెట్టాలని పిలుపునిచ్చారు. దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలచి అశువులు బాసిన పెద్దలు మంద జగన్నాధం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, రామ్ గొల్ల శ్రీనివాస్ మాదిగ,మోత్కూర్పల్లి నవీన్ మాదిగ,పెద్దల ప్రభాకర్ మాదిగ, రాంగోళ్ళ బాబు మాదిగ, కోయ బాలరాజు మాదిగ, పెద్దల మల్లేష్ మాదిగ, దేశపాండ ప్రసాద్ మాదిగ, సగ్గు ఆంజనేయులు మాదిగ, ఎర్ర బాబు మాదిగ, సిరిపంగా గణేష్ మాదిగ, కోయ ఉపేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### హెల్మెట్ ధరిస్తే ప్రమాదంలో రక్ష

### హుజూర్ నగర్ ఎస్ఐ ముత్త య్య

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 13, ప్రభాతవార్త :*



రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించా లని, ట్రాఫిక్ నిబంధనలు పాటించా లని హుజూర్ నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య సూచించారు. సోమవారం రాత్రి హుజూర్ నగర్ ఇందిరా సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్స వాల్లో భాగంగా అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనియెడల జరిమానాలు, ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదం జరిగిన తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. తొందరపాటు, రాంగ్ రూట్, నిర్లక్ష్యం తో రహదారులపై వాహనాల నడిపి ప్రమాదాలకు కారణం కావద్దని హెచ్చరించారు. వాహనదారులు విధిగా బైక్ ఆర్సి లైసెన్స్, ఇన్సూరెన్స్ లు కలిగి ఉండాలని కోరారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వినూతన్నంగా ముగ్గుల పోటీలు

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*



ఒకే చోట అందరు మహిళలను పిలిచి ముగ్గుల పోటీలను నిర్వహించడం సాధారణమైన విషయమే అయితే పండుగ పూట మహిళలను ఇబ్బంది పెట్టకుండా వారి వారి ఇంటివద్దనే తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులకు బహుమతులు ఇవ్వడానికి వినూత్నంగా ఆలోచించి అమలు పరిచారు.మండలంలోని 13వ వార్డులో మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ పావని ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు.భోగి పండుగ సందర్భంగా ప్రతి ఆడపడుచు వారి వారి ఇంటిముందు తీర్చిదిద్దిన ముగ్గులను న్యాయ నిర్ణేతల కమిటీ సభ్యులు ప్రతి ఇంటికి వచ్చి ముగ్గులను పరిశీలించారు.దీంతో ఆడవారు ఎంతో సంతోషించారు.పండుగకు ఇంటిముందు వేసిన ముగ్గులనే ప్రామాణికంగా బహుమతులు అందజేయడం చాలా సంతోషంగా ఉందని మహిళలు పేర్కొన్నారు.మన పండుగను, సంసస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉన్న చక్కని ముగ్గులను ఇంటింటికి వెళ్ళి పరిశీలించడం తమకు కూడా ఎంతో గొప్ప అనుభూతిని కలిగించిందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.వార్డు మొత్తంలో ఉన్న అన్ని ఇండ్లను కలియ తిరిగి మంచి ముగ్గులను ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు.ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను ఎంపిక చేసి అందిస్తామని మట్టిపల్లి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం ఉదయం అన్ని ఇండ్ల ముందు ఉన్న ముగ్గులను నిశితంగా పరిశీలించారు.

## శంభులింగేశ్వరునికి మహాఅభిషేకములు

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*

ఎంతో అరుదుగా వచ్చే పుష్య పౌర్ణమి రోజున సోమవారం భోగి పండుగ రావడంతో అన్ని ఆలయాలలో పండుగ శోభ సంతరించుకుంది.అన్ని హరి హర ఆలయాలలో కూడ ఆప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ముద్ద శంభులింగేశ్వరుని సన్నిధిలో స్వామి వారికి పంచామృతాభిషేకములు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మునుగోడు మండల వాస్తవ్యులు చొల్లేటి వెంకటేశ్వర్లు ధనలక్ష్మి దంపతులు స్వామి వారికి వెండి కండ్లను అందించి తమ భక్తిని చాటుకున్నారు.దాతలకు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు.



# చేనేత భవన నిర్మాణానికి కృషి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

సూర్యాపేట చేనేత సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాం రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,పీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణా రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత ,జౌళి కార్మికుల అభివృద్ధి కోసం ఇప్పటికే 168 కోట్లు కేటాయించడం జరిగింది తెలిపారు. చేనేత అభయ హస్తం మూడు పథకాలు చేనేత కార్మికులకు అభివృద్ధికి తోడ్పడుతుందని వెల్లడించారు. చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. జియో ట్యాగ్ సహకార సంఘం భవనం ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల భరోసాగా అభయహస్తం లో పొందుపరిచిన భద్రత భరోసా మూడు పథకాలను అమలు చేస్తూ 168 కోట్లు ప్రకటించడం ధన్యవాదాలు తెలుపుట గురించి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు అలాగే కొంతమంది చేనేత కార్మికులకు జియో



టాగ్ రాలేదని అలాగే 75 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సూర్యాపేట చేనేత సహకార సంఘ భవనం శిథిలావస్థకు చేరిందని వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు కూలటానికి సిద్ధంగా ఉన్న సహకార సంఘం భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు ,కోశాధికారి బాల్నే మల్లయ్య ,సంఘ నాయకులు గండూరి రమేష్ ,నాగుల శ్రీనివాస్, యలగందుల సాయి నేత, ముశం హరి ,మోత్కూరి మధు ,రుద్ర దామోదర్ కోట రమేష్, ముషం సూర్యం , సూరేపల్లి మార్కండేయ, యలగందుల లక్ష్మయ్య , ముషం శ్రీధర్ ,బూర రవి ,మానుపురి వెంకటాచలం, జెల్లా శివాజీ ,రుద్ర నారాయణ ,బిక్షపతి జెల్ల సూర్యనారాయణ సంగి శెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

# ఆడంబరంగా గోదాదేవి కళ్యాణం

తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని కొండపైన గోవిందా క్షేత్రం ఆవరణలో సోమవారం నాడు శ్రీ వెంకటేశ్వర దేవాలయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడంబరముగా గోదాదేవి కళ్యాణం నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు రఘు శర్మ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టిపర్తి వెంకటేశ్వరరావు గొట్టిపర్తి శ్రీనివాసరావు ఎల్సోజు దీన్ దయాల్ ఇమ్మడి వెంకటేశ్వర్లు పందిరి సత్యనారాయణ రూపని వెంకన్న మంద పద్మా రెడ్డి ఈదునూరు సుభాష్ రెడ్డి సోమ శ్రీనివాస్ సోమ లక్ష్మయ్య హనుమంతరావు మూలఅశోక్ రెడ్డి ఉదయశ్రీ పాలకుర్తి వెంకట సత్యనారాయణ సామిశెట్టి శ్యాం భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి వేడుకలు

తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.

తుంగతుర్తి నియోజకవర్గం లోని మండలంలో సోమవారం జరిగిన భోగి వేడుకల్లో మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు వారి వారి మండలాలలో ప్రజలు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున చేరి భోగి మంటల కాంతుల మధ్య కోలాటం వేస్తూ ఆనందంగా నృత్యాలు చేసారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఒకరికి ఒకరు భోగి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు భోగి మంటల్లో చెడు ఆహుతై మంచి ఉదయించాలి. అందరి చేడు ఆలోచనలు భోగిమంటల్లో బూడిదవ్వాలి. ప్రతి ఒక్కరికి సరికొత్త ఆలోచనలు, అభివృద్ధితో ముందుకు సాగాలి. పాడిపంటలు



సమృద్ధిగా పండి తెలంగాణా రాష్ట్రం తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. వారు భగవంతుని వేడుకున్నారు. ప్రజల కష్టాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా మల్లోచ్చే భోగి వరకు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని పాపం మొత్తం భోగిమంటల్లో ఖాళీ ధర్మం ఉండాలని వారు కోరుకున్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా ప్రజలకుసంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో తులతూగి, ఆయా రంగాల్లో శ్రేయస్సు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో సే.పాముఖ్యత ఇవ్వాలని ఆందరు హెల్మెట్,సీట్ బెల్ట్ వాడుతు ప్రయాణాలు చేయాలని సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు.

# ఘనంగా గోదాదేవి కళ్యాణం

హుజూర్ నగర్ రూరల్. జనవరి , ప్రభాతవార్త:



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ శాల్మలికంద ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో భోగి పండుగ సందర్భంగా సోమవారం శ్రీ గోదాదేవి వేణుగోపాల స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ప్రాతఃకాల పూజల అనంతరం పంచామృత అభిషేకం, నిత్యఆరాధన , ఆరగింపు , ఆళ్వార్లకు ధృవగోదా అమ్మవారికి ,అనంత పద్మనాభస్వామి వారికి మంగళాశాసనం, అనంతరం గోదాక్రిష్ణ స్వామి వారిని పల్లకిసేవ జరిపారు . అనంతరం ఎదుర్కోలు, కల్యాణ ఘట్టం, విష్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం రక్షాబంధనం, యజ్ఞోపవీత ధారణ, పాదప్రక్షాళన, నూతన వస్త్ర సమర్పణ, కన్యాదానం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, మాల మార్పిడి, అక్షతారోపణ చేశారు. అనంతరం నివేదన, నీరాజన మంత్రపుష్పాలు వైభవంగా జరిగాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాద వితరణ అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ధర్మకర్తలు, గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్,మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్,పెనుబల్లి హనుమంతరావు ,ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, మధుసూదనాచార్యులు, దేవి ప్రసన్నకుమారా చార్యులు, శివరామ్ శర్మ, పరవస్తు శ్రీనివాస చార్యులు , హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, ఎస్సై ముత్తయ్య, యరగాని నాగన్న గౌడ్, గూడెపు శ్రీనివాస్, ఈడుపుగంటి సుబ్బారావు, మంత్రిప్రగడ వెంకటేశ్వరరావు, గండు సైదులు, యరగాని గోపాలం. రామస్వామి గౌడ్, యరగాని భిక్షం, యరగాని నరసింహారావు, చిమట చిన్న సైదులు, మాదుగుల కనకయ్య, లింగయ్య, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్, నాగరాజు, ముడుంబై లక్ష్మి, గిరిజ కుమారి, అనసూర్యమ్మ, ఉషారాణి, పద్మ, నాగమణి, విజయలక్ష్మి, రూప, కళావతి, పద్మ, బేతవోలు కోలాట బృందం ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా వెలుగొందాలి సంక్రాంతి శుభాకాంక్షలు ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

భోగ భాగ్యాలతో రాష్ట్రం సుభిక్ష ంగా వెలుగొందాలని రాష్ట్ర నీటిపా రుదల, పౌర సరఫరాల శాఖామ ంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ రెడ్డి ఆకాంక్షి ంచారు.సంక్రాంతి పర్వదిన ోత్సవాన్నిపురస్కరించుకుని ఆయన రాష్ట్ర ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.కుల,మతాలకు అతీతంగా సమస్త రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.రాష్ట్రానికి వెన్నెముకగా నిలిచిన రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి సాధించడం సంవత్సర కాలంలో ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి ప్రతీకగా ఆయన అభివర్ణించారు.ఇది రైతునామ సంవత్సరమని రాష్ట్ర ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పడానికి యావత్ భారత దేశంలోనే తెలంగాణా రైతాంగం కనీవినీ ఎరుగని రీతిలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం అద్దం పడుతుందన్నారు.రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు గాను గడిచిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ ల నిర్మాణాలను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసేందుకు గాను బృహత్ ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు.అభివృద్ధికి విద్యనే తొలిమెట్టు అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల అంచనా వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాలలు నెలకొల్పుతున్నట్లు ఆయన వెల్లడించారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం కామన్ డైట్ ప్రవేశ పెట్టడంతో పాటు ఏక కాలంలో 40 డైట్ చార్జీలు,200 కాస్మొటిక్ చార్జీలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతిగృహాలలో ఉంటూ విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఇకపై సన్న బియ్యం అన్నం వడ్డించ బోతున్నట్లు ఆయన తెలిపారు.అంతే గాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు తెల్ల రేషన్ కార్డుదారులందరికి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.పౌర సరఫరాల శాఖలో తెచ్చిన అనేక సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు ఇచ్చాయని,గడిచిన దశాబ్దాకాలంగా భ్రష్టు పట్టిపోయిన నీటిపారుదల రంగాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామన్నారు.ఇదంతా రాష్ట్రసర్వోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అని ఇందులో రాష్ట్ర ప్రజలు భాగస్వామ్యం అయి ఇతోధికంగా తోడ్పాటునందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఇన్స్పైర్ అవార్డు అందుకున్న కిషోర్ కుమార్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

పోలీస్ డిపార్ట్మెంట్ ఏ ఆర్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న పల్లె కిషోర్ కుమార్ కవి రచయిత సింగర్, ఉమ్మడి నల్గొండ జిల్లా జనయిత్రి ఫౌండేషన్, అధ్యక్షుడు ఎన్నో రకాల సామాజిక సేవా సోషలిస్టు, కరోనా సమయంలో ఎంతోమందిని ఆదుకొని వారికి తన సేవలను అందించాడు, ఆయన సేవలను గుర్తించిన పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని ఇన్స్పైర్ రాయల్ ప్రతిభా అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం మైసూర్ లోని కింగ్స్ కోర్ట్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి సమాజంలో ఇలా ముందుకు వచ్చి సేవ చేస్తున్న కిషోర్, ప్రతి ఒక్కరు పల్లె కిషోర్ కుమార్ ల ప్రజలకు సాయపడాలన్నారు,ప్రపంచ శాంతి, సౌభ్రాతృత్వం కోసం సేవల్ని గుర్తించి జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, కన్నడ సాహితీ వేత్తలు, కన్నడ రాజకీయ నేతలు పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో ఘనంగా భోగి మంటలు

*చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా సోమవారం భోగి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, ఆడ పడుచులు ఉదయాన్నే లేని భోగి మంటలు వేసుకున్నారు. ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులతో బొబ ్బమ్మలు పెట్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మార్నింగ్ వాకింగ్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన బోగి వేడుకల్లో బోగి మంటలు వేసుకుని వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మార్నింగ్ వాకింగ్ కమిటీ అధ్యక్షులు వెల్తురి జంగయ్య, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ఊడుగు రమేష్‌గౌడ్, చింతల ప్రభాకర్‌రెడ్డి, కాసుల వెంకటేశం, చింతల తిరుమల్‌రెడ్డి, ఉష్కాగుల వెంకటేశం, మొగుదాల రమేష్, నాగరాజు, జక్కర్తి శేఖర్, శెవ్వగోని మహేష్, కేసిడి సత్యనారాయణరెడ్డి, ఆనంద్‌రెడ్డి, జెటంగి రవి, రాజు, సహదేవ్, బ్రహ్మయ్య, శ్రీశైలం, వికాస్ తదితరులున్నారు. అదే విధంగా వలిగొండ రోడ్డులో గల కళ్లెం పెంటారెడ్డి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోగి మంటల్లో కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అవిశెట్టి లింగస్వామి యాదవ్, ప్రతినిధులు దర్శనపు యాదయ్య, గజం తులసీరాం, బొంగు వెంకటేశం, బొక్క వికాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి ప్రదీప్‌రెడ్డి తదితరులున్నారు.

## సక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

*చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16వ వార్డు చెర్కుబావి ఏరియాలో అఖిలభారత మహిళా సంఘం, భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య డివైఎఫ్ఐ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో సక్రాంతిని పురస్కరించుకుని సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో సామాన్యులపై రోజు రోజుకు పెనుభారం పడుతుందన్నారు. మహిళలు సంఘటితమై సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల దాసు, డివైఎఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఖయ్యూం పాషా, మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ, దొడ్ల అండాలు, పంతంగి సోమరాజు, వీరమల్ల యాదయ్య, ఎండి.బాబు, ఎండి.జానీ, చొల్లేటి శ్రీనివాసచారి, ఎల్లంకి సైదులు, బొంగు లింగస్వామి, బొంగు వెన్నెల, కాలనీ వాసులు తదితరులు పాల్గొనా న్నరు.

## తెలుగు సాంప్రదాయానికి ప్రతిక రంగవల్లి

### బిజెపి ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు

*చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త*



కెతెలుగు సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతిక ఇంటి ముందు రంగవల్లి అద్దం పడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబులు అన్నారు. స్థానిక 11వ వార్డు పరిధిలోని దొరవాటి ఇంటి సమీపంలో బిజెపి వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున మహిళలు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం భోగి మంటలు వేసి వేడుకలను నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, బడుగు శ్రీరాములు, గోశిక భిక్షపతి, గోశిక పురుషోత్తం, గోశిక ధనుంజయ్య, దాసోజు భిక్షమాచారి, కడారి కల్పన యాదవ్, వనం ధనుంజయ్య, తడక సురేఖ, గోశిక నీరజ, చింతకింది కిషోర్, చింతకింది అంజయ్య, వరగంటి బోవయ ంయ, సోమ నాగలింగం, పాండాల కిరణ్, రాజపేట మహేష్, రాజపేట ప్రవీణ్, చింతకింది సంపత్, నందు, పాండాల నవీన్, బొంగు వెంకటేశం, పోలోజు విజయ్, నందు, గోశిక నరహరి తదితరులున్నారు.

## నిజాయితీ వార్తలకు నిలువుటద్దం వార్త దినపత్రిక

*మోతె,జనవరి13,ప్రభాతవార్త:*



ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ నిజాయితీ వార్తలకు నిలువుటద్దంగా వార్త దినపత్రిక పని చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో జాతీయ దినపత్రిక "వార్త" నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతర సమాచారం అందిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో వార్త దినపత్రిక చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,వార్త రిపోర్టర్ అనంతుల యల్లయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునగంటి నాగరాజుగౌడ్,గ్రామశాఖ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి,మాజి ఉపసర్పంచ్ మధు,సీనియర్ నాయకులు సతీష్‌బాబు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మణికంఠ స్వాముల శోభాయాత్ర

*నడిగూడెం(సూర్యాపేట)*

శబరినగర్ అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి అలంకార్ టాకీస్ సెంటర్, పూల సెంటర్, పిఎస్ సెంటర్ మీదుగా శబరినగర్ అయ్యప్ప స్వామి ఆలయం వరకు బాల మణికంఠ స్వాములతో 27 వెండి కళశాల శోభాయాత్ర కన్నులపండువగా నిర్వహించారు. శంకర్ విలాస్ సెంటర్ నుండి నిర్వహించిన శోభాయాత్ర లో పెద్దసంఖ్యలో అయ్యప్ప స్వాములు,భక్తులు శోభాయాత్ర లో పాల్గొన్నారు. ఈ శోభాయాత్రలో అయ్యప్పస్వాములకు భక్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు మాట్లాడుతూ భక్తుల ఆర్థిక సహాయంతో దేవాలయం నందు అయ్యప్ప స్వామికి అభిషేకాల కోసం 27 వెండి కళశాలను చేయించడం జరిగిందని అన్నారు. మంగళవారం మకర సంక్రాంతి నాడు ఉదయం 27 వెండి కలశాలతో అయ్యప్ప స్వామి మూలవిరాట్టుకు పంచామృత్రాలతో అభిషేకాలు, సాయంత్రం మకరజ్యోతి దర్శనం, అనంతరం పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె శ్రీనివాసులు అన్నారు. స్థానిక కనకదుర్గ వ పూజా స్టోర్స్ వారు 18 కిలోల కర్పూరం ఆలయానికి అందించారని వారికి ఆలయ కమిటీ తరఫున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గొట్టిముక్కల శ్రీనివాస రెడ్డి, వేమిశెట్టిమధు, సంపత్ స్వామి, కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్ గుప్త, స్వాములు పాల్గొన్నారు.



## మాజీ ఎంపి మంద జగన్నాధం మృతి దళిత జాతికి తీరనిలోటు

*చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త*




నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాధం మృతి దళిత జాతికి తీరనిలోటని పలువరు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఎంపీగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్‌కుమార్, నకిరేకంటి సతీష్, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, గుడ్డేటి ప్రవీణ్, బర్రె సుధాకర్, మాచర్ల ప్రదీప్, ఎర్ర విగ్నేష్ తదితరులున్నారు.

## క్షీరాభిషేకం

*మోతె,జనవరి13,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సిరికొండత గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ,సాగుభూమికి రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ,కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.అనంతరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందిగామ కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు రావుల వెంకన్న,మాజి ఉప సర్పంచ్ బొర్ర మధు,సీనియర్ నాయకులు కుప్పరాజు సతీష్‌బాబు,గునగంటి వెంకటనారాయణగౌడ్,ఉప్పల వీరస్వామి,రామస్వామి,వెంకట్‌రెడ్డి,నందిగామ రామ్‌రెడ్డి,సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గునగంటి నాగరాజుగౌడ్,యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్సూర్, సిరికొండ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజి వార్డు మెంబర్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యుఐ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## భోగి పండ్లతో దిష్టి తీస్తున్న తల్లులు.

*తిరుమలగిరి జనవరి 13 ప్రభాతవార్త.*

భోగి పండగ రోజున పిల్లలకు భోగి పళ్లు పోయడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. భోగి పండ్లను చిన్న పిల్లల తలపై పోస్తారు. భోగిపండ్లుగా రేగుపండ్లను ఉపయోగిస్తారు. అయితే పిల్లలకు భోగి పళ్లు ఎందుకు పోస్తారు ఈ సాంప్రదాయం వెనుక ఉన్న ఆంతర్యం, పురాణ కథ ంటో తెలుసుక ుందాం.. తెలుగు వా రు జం ుపుక ునే అతి పెద్ద ప ండుగ సం క్రాంతి. అంటే కొత్త అ ల ్లళ్ళు, సి నిమా లు, ముగ్గులు, గొ బ్బెమ్మలు, భోగి మంటలు, గంగి ెద్దులు, పిండి



వంటలు, హరిదాసు కీర్తనలు, కోడి పందాలు వంటి సందడి. మొదటి రోజుని భోగిగా జరుపుకుంటారు. భోగ భాగ్యలను ఇచ్చే భోగి రోజున అభ్యంగన స్నానాలు చేసి భోగి మంటలు వేసి ఆవు పేడతో చేసిన పిడకలను ఆ మంటల్లో వేసి పండగను జరుపుకుంటారు. ఎముకలు కొరికే చలిని తరిమి కొడతారు. సాయంత్రం చిన్న పిల్లలకి భోగి పళ్ళు దిష్టి తీసి భోగిపళ్ళు పోస్తారు. పేరంటము జరుపుతారు. ఇలా చేయడం వలన పిల్లలకు దృష్టి దోషం తొలుగుతుందని భావిస్తారు. దీంట్లోనే భాగంగా సోమవారం బోగినాడు పిల్లలకు భోగిపండ్లతో తలపై పూసి దిష్టి తీస్తున్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

*భువనగిరి రూరల్ జనవరి 13 ప్రభాతవార్త :*



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ప్రజాస్వామ్య బద్ధంగా ప్రశ్నిస్తే దాడులు చేస్తారా, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ వైఖరి ఎండగడతామని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు హెచ్చరించారు. సోమవారం వారు పట్టణ కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై నెరవేర్చడంలో విఫలమైనప్పుడు ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నించడం మా హక్కు, ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగడం, కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం ఇదేనా ప్రజా పాలన అంటూ కాంగ్రెస్ శ్రేణులను ఘాటుగా ప్రశ్నించారు. దాడులకు నిరసనగా శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు చేపడితే అరెస్టులు చేసి జైల్లో పెట్టడం, భువనగిరి నలుమూలల పోలీసులతో దిగ్బంధనం చేయడం చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామా, ఫ్యూడల్ వ్యవస్థలో ఉన్నామానని వారువిద్దేవా చేశారు. ఆరు గ్యారంటీల గారడి మాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని ప్రజలకు అర్థమైందని ,త్వరలోనే కర్రు కాల్చి వాత పెడతారని వారి హెచ్చరించారు. గత పది ఏళ్లలో రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో పాలన కొనసాగిందని, రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామన్నారు. సాధ్యం కానీ హామీలు ఇచ్చి పాలన చేతకాక ప్రత్యక్ష దాడులు చేయడం మనుకోవాలని హెచ్చరించారు. మంచికి మంచి, దాడులకు ప్రతి దాడులు ఉంటాయని బిఆర్ఎస్ పార్టీకి 70 లక్షల కార్యకర్తలు ఉన్నారని, మేము కన్నెర్ర చేస్తే మరోలా ఉంటుందని, మా నాయకుడు శాంతియుత మార్గంలో నడవడమే నేర్పించారన్నారు. ఇప్పటికైనా మీ కార్యకర్తలను అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. పార్టీ కార్యాలయం పై దాడులు చేస్తుంటే పోలీసులు వీడియోలు తీస్తూ వారికి సహకరించారని, శాంతిభద్రతలను కాపాడవలసిన పోలీసులే గుండాలకు సహకరిస్తున్నారని, సిపి, డిసిపి గమనించాలని, అధికారం శాశ్వతం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేష్,మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బీమాతో రైతు కుటుంబాలకు ధీమా

*అడ్డగూడూరు, జనవరి13 ప్రభాతవార్త:*



ఏ కారణం చేతనైన మృతి చెందిన రైతు కుటుంబాలకు రైతు బీమా పథకం ధీమాగా నిలుస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండలంలోని కోటమర్తి గ్రామానికి చెందిన చల్ల సోమేశ్ గత ఏడాది నవంబర్ లో అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను కలిసిన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం అందించే బీమా పరిహారం రైతు నామినీ బ్యాంకు ఖాతాలోకి జమ చేసిందని తెలిపారు. రైతుబీమా డబ్బుతో కుటుంబ అవసరాలకు ఖర్చు చేసుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల భిక్షం, నాయకులు పాశం సత్యనారాయణ, గూడ శ్రీనివాస్, తోట వెంకన్న, శీల వెంకన్న, చంద్రమోళి, చిప్పలపల్లి గిరిబాబు, ముద్రబోయిన లచ్చయ్య, లింగయ్య, మందుల బిక్షం, మందుల యాదగిరి, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్ ఐ

*మద్దిరాల/జనవరి13:ప్రభాతవార్త:*



మద్దిరాల మండల ప్రజలకు తాసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ఎస్ఐ మెతుకు వీరన్న భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నాడు తాసిల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలం సంక్రాంతి పం డుగను జరుపుకోవాలని రైతులు పాడిపంటలతో పచ్చని పంట పొలాలతో ధన్య రాశులతో తులతూగాలని కోరారు. ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో వివాదాలకు గొడవలకు పాల్పడకుండా ఉత్సవాల సమయంలో ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా మహిళలను ముగ్గులు వేసే టైంలో గౌరవించి అందరూ కలిసిమెలిసి సంతోషంతో సంక్రాంతి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో శ్రీనివాసరావు

*నూతనకల్.. జనవరి 13 ప్రభాతవార్త*



..మండల కేంద్రముతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామా లలోని ప్రజలకు ప్రజా ప్రతిని ధులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన తాసిల్దార్ శ్రీనివాస్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ మండల ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు భోగ భాగ్యాలను సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు

## ఆలయ కమిటీ చైర్మన్ గా నరసయ్య యాదవ్

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట*

చివ్వెంల మండల పరిధిలోని లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ గా పాలెబోయిన నరసయ్య యాదవ్ ను నియమిస్తూ ఎండోమెంట్ అధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా కుర్ర సైదులు, వీరబోయిన సైదులు, సిరపంగి సైదమ్మ, మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన చిన్న మల్లయ్య, పా లేబోయిన నరేష్ పిల్లే ను నియమిస్తూ ఉత్తర్వులుజారీ చేశారు. ఫిబ్రవరిలో లింగమంతుల స్వామిజాతర జరగనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.

# ఘనంగా భోగి మంటలు

## భోగి మంటలతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంతోపాటు మండలంలోని పలుగ్రామాల్లో సం క్రాంతి పండుగ మొదటిరోజు అయిన భోగి మంటలతో ప్రజలు సం క్రాంతి పండుగను బంధువు లు, కుటుంబ సభ్యులతో ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామునే అనేక మంది తమ ఇండ్ల ముందు భోగి మంటలువేసి స ం క్రాంతి సంబరాలను కుటుంబసభ్యులతో ఆనందంగా జరుపుకున్నారు. మొత్తం 3 రోజులు నిర్వహించే సంక్రాంతి పండుగలో మొదటిది భోగి మంటలతో పండుగను ప్రారంభించారు. చిన్నా,పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు భోగి మంటల ముందు నృత్యాలు చేయడంతోపాటు పండుగ సందర్భంగా పిండి వంటలు వండుకొని సంతోషంగా గడిపారు. అలాగే పండుగ వేళ పట్టణంలోని పలు దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పిల్లలు, పెద్దలు పలుచోట్ల గాలి పటాలు ఎగురవేసి తమ సంతోషాలను వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడలు, ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించారు. పట్టణంలోని సిఐ కార్యాలయంలో సిఐ చరమందరాజు దం పతులు భోగి మంటలు వేసి పండుగ వేడుకలు జరుపుకున్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

*తిరుమలగిరి జనవరి14 ప్రభాతవార్త.*



టాప్ తిరుమలగిరి మున్సి పాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్పర్సన్ శాగంటి అనసూయ రాములు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెదజల్లి , రైతులు పాడి పంటలతో హాయ్ ఆరోగ్యాలతో అన్ని రంగాల్లో మంచి ప్రగతి రావాలని ఆమె కోరారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్క ృతికి ప్రతీకని ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని తెలిపారు. ప్రజలందరూ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ప్రజలు అందరు రోడ్డు పైకి వెళ్లి వాహనాలు నడిపేవారు హెల్మెట్,సీట్ బెల్ట్ పెట్టుకొని ప్రయాణాలు చేయాలని ఆమె సూచించారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె కోరారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

*..నూతనకల్.. జనవరి 13 ప్రభాత వార్త..*



ఉమ్మడి మండలంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామా లలోని ప్రజలకు,రైతులకు పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు, ప్రజలకు భోగ భాగ్యాలను సుఖసంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరారు.

## ఘనంగా భోగి వేడుకలు

*తుంగతుర్తి. జనవరి 13. ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలలో భోగి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామాలలోని యువకులు ఉదయం వేళలో భోగి మంటలు వేశారు యువతులు తమ తమ వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ముగ్గులో పెట్టి పూజలు నిర్వహించారు గంగిరెద్దులవారు వీధులలో గంగిరెద్దులతో ప్రదర్శనలు చేశారుహరిదాసులు కథలు చెప్పుకుంటూవీధులలో తిరిగారు చిన్నపిల్లలు తమ తమ గ్రామాలలో పతంగులను ఎగరవేశారు అలాగే చిన్నారులకు భోగి పళ్ళు పోశారు ప్రజలు ఆనందోత్సవాల మధ్య భోగి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

## ఘనంగా భోగి వేడుకలు

*నూతనకల్... జనవరి 13. ప్రభాతవార్త*

.. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో భోగి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామాలలోని గ్రామస్తులు ఉదయం వేళలో భోగి మంటలు వేశారు మహిళలు తమ తమ వాకిట్లో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ముగ్గులో పెట్టి పూజలు నిర్వహించారు

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి మార్కెట్ కమిటీచైర్మన్

*తుంగతుర్తి.జనవరి 13. ప్రభాతవార్త*



తుంగతుర్తి,మద్దిరాల,నూతనకల్ మండలాల ప్రజల కు,రైతులకు సంక్రాంతి శుభాకాంక్షలు ఆనందో త్సవాల మధ్య ప్రశాంతంగా జరుపు ్కోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు సోమవారం ఆయా మండలాల ప్రజలకు,అధికారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఆయనతోపాటు పశువుల అశోక్. ఎన్ ఎస్ యు ఐ మండల కోఆర్డినేటర్ అశోక్ తదితరులు ఉన్నారు

## ఘనంగా గోదాదేవి కళ్యాణం

*తుంగతుర్తి.జనవరి 13. ప్రభాతవార్త*


మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం రంగనాథ స్వామి గోదాదేవిల కళ్యాణం అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు ఈ కళ్యాణాన్ని భక్తులు కనుల విందుగా వీక్షించారు కళ్యాణానికి ముందు భక్తులు దేవాలయానికి తలంబ్రాల బియ్యంతో చేరుకున్నారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పూజారి కాటూరి రామాచార్యులు దేవాలయ మాజీ చైర్మన్ ముత్యాల చైర్మన్ శివకోటి యాకానంద చారి. పూసపెల్లి యాదగిరి అండాలు గోస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు

*:మాడుగులపల్లి, జనవరి 13 ప్రభాతవార్త.*

మండల కేంద్రంలో, ( డివైఎఫ్ఐ) భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క పోటీలలో ఎక్కువమంది యువతు లు పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొనగా, గెలుపొందిన వారికి . మొదటి బహుమతి పుల్లెంల పల్లవి, రెండో బహుమతి పుల్లెంల యమున, మూడో బహుమతి నిహారిక, నాలుగో బహుమతి మోనిక, ఐదో బహుమతి మమత, ఆరో బహుమతి సలోమి, గెలుచుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ నాయకులు అలుగుబెల్లి నర్సి రెడ్డి, ఊర ఎల్లయ్య యాదయ్య పాల్గొని బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ మల్లారెడ్డి చారి రవి ముత్తారెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, లక్కీ, అరుణ్ ప్రసాద్, దర్శనం కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కలశలములతో శ్రీవెంకటేశ్వరుని గ్రామోత్సవం



మేళ్ళచెరువు జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా కలశములతో స్వామివారి, అమ్మవార్ల గ్రా మోత్సవం, రథోత్సవం, భజన కోలాటములతో పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. 29వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, అభిషేకములు, హారతులు శాస్త్రోక్తంగా జరిగాయి. శ్రీగోదాదేవి రం గనాద స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గర్భా లయంలో ఉన్న స్వామివారి మూల విరాట్‌ను డ్రై ఫ్రూట్స్ తో గొప్పగా అలం కరించారు. పల్లకీసేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు,పూజ లు ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో,రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రి యా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, ఆలయ ంలో, రామాపురంలో వే ంచేసి యున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు, గోదాదేవి రంగనాథస్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్య నిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి,నాగెళ్ళ శ ంభిరెడ్డి,ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్ట రాచా ర్యులు ,తరుణ్ దత్,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచా ర్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ,యాతవాకిళ్ల భానుక ిరణ్ శర్మ,నల్లాన్ చక్ర వర్తు లవెం వాసు దేవాచార్యులు,వేదాంతం వరప్ర సాదా చార్య లు,తిరునగరు వెంకటకే శవాచా ర్యులు, శ్రీనివాసాచార్యులు,లక్ష్మీనరి సింహాచార్యుల ం,జో ష్యుల శ్రీరావ ుచంద్రమూ ర్తి,స్వర్ణ యాజి వెం కటనారా యణ,వామదేవ శివా చార్య,బొర్రా రాజగోపాలం,వ నారేపల్లి పవన్‌కు మారాచా ర్యులు,చీమలకొండ నాగవరప్రసాదశాస్త్రితోపాటు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా సాగుతున్న అధ్యయనోత్సవాలు


## -వెన్నకృష్ణుడు, కాళీయమర్ధనుడి అలంకారాల్లో దర్శనమిచ్చిన యాదగిరీశుడు


## -స్వామి వారి సేవలో పాల్గొని తరించిన భక్తజనం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన అధ్యయనోత్సవాల లో అంగ రంగ వైభవంగా జరు గుత ున్నాయి. ఈ తరుణంలో సోమ వారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం అధ్యయనోత్సవాలలో భాగంగా దివ్య ప్రబంధ పారా యణములను పారాయణికులచే నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారిని వెన్న కృష్ణా వతారం అలం కరణ గావించి భక్తుల ధులలో ఊరేగింపు వేడుకగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాంచరాత్రాగమ రీత్యా ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం అధ్యయనోత్సవాలలో భాగంగా ద్రావిడ ప్రబంధ సేవా కాలం పారాయణిక స్వాములచే అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీస్వామి వారిని కాళీయ మర్ధనుడిగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఆలయ తి రువీ ధులలో ఊరే గింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలలో భాస్కరాయణి నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్య నిర్వహ ణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిం చుకున్నారు.





# యాదగిరీషుని సేవలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

## -మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన దేవస్థాన ఈవో ఏ.భాస్కరరావు

## -శ్రీగోదాదేవీ కళ్యాణోత్సవం సందర్భంగా పట్టువస్త్రసాలు సమర్పించిన స్పీకర్



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు దేవస్థాన మర్యాదలతో వరివట్టం కట్టి, మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా వేదపండితులు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు యాదగిరిగుట్ట క్షేత్ర విశిష్టతను వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలో ముఖమండపం వద్ద వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు శాలువాతో సన్మానించి, శ్రీస్వామి వారి మెమోంటో, ప్రసాదాన్ని బహూకరించారు. అదేవిధంగా స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా సోమవారం చివరి రోజు కావడంతో శ్రీకృష్ణ గోదా దేవీతిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టువస్త్రాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తన శిరస్సుపై పెట్టి తీసుకుని వచ్చి సమర్పించారు. అనంతరం కళ్యాణాన్ని వీక్షించి తరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికి ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.



# డైరీ, క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ. జనవరి 13 ప్రభాతవార్త



బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన బంజారా అఫిషియల్ డైరీ, క్యాలెండర్ వారి సంస్కృతి ప్రతిబింబించేలా వుందని మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.సోమవారం మిర్యాలగూడ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో బంజారా ఉద్యోగుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణను చేసిన అనంతరం మాట్లాడారు.తెలంగాణలో అత్యధికంగా వున్న బంజారాల గోత్రనామాల ు,వంశవృక్షాలు వాటిలో చేర్చి ఆయా వర్గాలను చైతన్య పర్చడం అభినందనీయమన్నారు.బంజారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని సూచించారు.గిరిజన ఉద్యోగులు తండాలు, అవాసాలలో ప్రజలను విద్య,వైద్యం పట్ల అవగాహన వుండేలా కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ పథకాలు గిరిజనులకు లబ్దిపొందేలా ఉద్యోగుల తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్ నాయక్,బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,ఎంపిడిఓ శంకర్ నాయక్,లాలు నాయక్,కొట్యా నాయక్,అరుణ,బద్దు,రమేష్ నాయక్, ఎం.రమేష్,ఉద్యోగుల సంఘం నాయకులు సేవాలాల్,మాత్రు నాయక్,రాగ్య నాయక్,బిక్కు,శంకర్ నాయక్,రవి నాయక్,సీతారం నాయక్, జర్నలిస్టులు అమీద్. అస్లాం మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు

# గోదా రంగనాదుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



రాజాపేట, జనవరి 13 ప్రభాతవార్త

భోగి పండుగను పురస్కరించుకొని రాజపేట మండలం రఘునాథపూర్ గ్రామంలో శ్రీ గోదా రంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవంలో,అదేవిధంగా రేణికుంట గ్రామంలో సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ గోదా రంగనాదుల తిరు కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దూది వెంకటాపురం గ్రామంలో రాధాకృష్ణుల ఊరేగింపు

రాజాపేట, జనవరి 13 ప్రభాతవార్త.

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో మేలుకొలుపుల కార్యక్రమం పూర్తిచేసుకుని సోమవారం శ్రీకృష్ణుడి రాధా ఊరేగింపు చేయడం జరిగింది. దూది వెంకటాపురం భక్త బృందం పాల్గొన్నారు. ప్రధాన వీధుల గుండా భక్తి పాటలతో భజనలు చేస్తూ బృందం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం సాంప్రదాయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు చెప్పారు.